తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
23 సెప్టెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 103
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



# కుటుంబానికో డిజిటల్ కార్డు

## దాని ద్వారానే రేషన్, ఆరోగ్యశ్రీ , కల్యాణలక్ష్మి వంటి సంక్షేమ పథకాలు

- ప్రతి ఒక్కరికీ హెల్త్ ప్రొఫైల్ డిజిటల్ కార్డు
- సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ వెల్లడి
- ఎమ్మెల్యేలు అవినీతికి దూరంగా ఉండాలి
- గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డబ్బులు తీసుకున్నందునే ఓడిపోయారు
- కష్టపడి పనిచేసిన వారికి తప్పక అవకాశాలు

హైదరాబాద్,

రాష్ట్రంలో త్వరలో ఫ్యామిలీ డిజిటల్ కార్డును తీసుకురాబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రతి కుటుంబానికీ ఈ కార్డును ఇస్తామని, దీని ద్వారానే రేషన్, ఆరోగ్యశ్రీ, కల్యాణలక్ష్మి వంటి

-మిగతా 2 లో



# ఇండో-పసిఫిక్ ప్రాంతానికి నాలుగు కోట్ల వ్యాక్సిన్లు

- ఇవి కోట్లాది మంది ప్రజల జీవితాల్లో ఆశాకిరణం
- యూఎస్‌లో క్యాన్సర్ మూన్‌షాట్ కార్యక్రమంలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ

క్వాడ్ సమ్మిట్‌లో పాల్గొనటం కోసం అమెరికాలో మూడు రోజుల అధికారిక పర్యటన చేస్తున్న ప్రధాని మోడీ క్యాన్సర్‌పై పోరాటంలో భాగంగా ఇండో-పసిఫిక్ ప్రాంతానికి నాలుగు కోట్ల (40 మిలియన్లు) వ్యాక్సిన్ డోస్‌లను అందించటానికి హామీ ఇచ్చారు. డెలావేర్‌లోని విల్మింగ్టన్‌లో ఏర్పాటు చేసిన

-మిగతా 2 లో



# చిరంజీవికి అరుదైన గౌరవం

- గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నా చిరంజీవి
- 56 చిత్రాలు.. 537 పాటలు.. 24 వేల స్టెప్పులతో ఈ రికార్డు దక్కింది

హైదరాబాద్,

నాలుగు దశాబ్దాలకుపైగా సినీ ప్రస్థానంలో కోట్లాది అభిమానులను సొంతం చేసుకున్న ప్రముఖ కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి.. సినీ పరిశ్రమకు చేసిన సేవలకు విశిష్ట గౌరవం లభించింది. ఆయన గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు. 156 చిత్రాలు.. 537 పాటలు.. 24 వేల స్టెప్పులతో అలరించినందుకు ఆయనకు ఈ

-మిగతా 2 లో



# త్వరలోనే బీఆర్ఎస్ దుకాణం బంద్

- ఆ పార్టీ రోజురోజుకూ చచ్చిపోతోంది
- 8,888 కోట్లపై కేటీఆర్ ఆరోపణలు అబద్ధం
- వారి హయాంలో రూ.7 లక్షల కోట్ల అప్పులు
- దాంట్లో రూ.2 లక్షల కోట్లు వారే దోచుకున్నరు
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శలు

ఆలేరు రూరల్/భువనగిరి

బీఆర్ఎస్ పార్టీ దుకాణం త్వరలోనే బంద్ అవుతుందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆ పార్టీ రోజురోజుకూ చచ్చిపోతోందని చెప్పారు. శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు ఎవరో

-మిగతా 2 లో

# బోనస్ కాదు....బోగస్

## సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ దగా

- టెండర్ల అక్రమాలపై విచారణకు సిద్ధం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్

సింగరేణి కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం దగా చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ బోనస్ విషయంలో అంకెల గారడీ చేసి కార్మికులను మోసం చేశారని విమర్శించారు. డిప్యూటీ సీఎం భట్టి, సీఎం రేవంత్ చెప్పిన మాటలకు పొంతన లేకుండా ఉందని అన్నారు. "1999 నుంచి 2004 వరకు టీడీపీ, 2004 నుంచి 2014 వరకు పదేండ్ల పాటు కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో ఉంది. పదేండ్ల కాంగ్రెస్ పాలనలో సింగరేణి కార్మికులకు 11 నుంచి 20 శాతం వరకు

-మిగతా 2 లో




# నేడు బంగాళాఖాతంలో అల్పపీడనం

- మరో 4 రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు

హైదరాబాద్,

రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఆదివారం తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక ప్రకటన చేసింది.. సోమవారం వాయవ్య, పరిసర పశ్చిమ -మధ్య బంగాళాఖాతంలో అల్ప పీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. వచ్చే మూడు, నాలుగు రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది



- 2 వారాల అనంతరం తిరిగి రంగంలోకి హైడ్రా
- కిష్టారెడ్డిపేటలో 3 బహుళ అంతస్తుల భవనాలు
- ప్రభుత్వ భూమిలోని నిర్మాణాలపై చర్యలు
- కూకట్‌పల్లి నల్లచెరువులో 16 షెడ్ల తొలగింపు
- అధికారులతో బాధితుల వాగ్వాదం.. తీవ్ర ఆవేదన
- నోటీసులు ఇచ్చాకే కూల్చివేస్తున్నాం: రంగనాథ్

అమీన్‌పూర్‌లోని పటేల్‌గూడలో కూల్చివేత

# హైడ్రా యాక్షన్



హైదరాబాద్ సిటీ/హైదర్‌నగర్/పటాన్‌చెరు,

గణేశ్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో రెండు వారాలపాటు కూల్చివేతలకు తాత్కాలిక విరామం ప్రకటించిన హైడ్రా.. తిరిగి తన పనిని మొదలుపెట్టింది. చెరువులు, ప్రభుత్వ స్థలాల్లోని అక్రమ నిర్మాణాలపై మరోసారి కొరడా ఝుళిపించింది. ఏకకాలంలో కూకట్‌పల్లిలో, అమీన్‌పూర్

-మిగతా 2 లో



# నాపై అవినీతిపరుడిగా ముద్రవేసే కుట్ర

- దీని వెనుక మోడీ హస్తం : అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ

తనను అవినీతిపరుడిగా నిరూపించేందుకు ప్రధాని మోడీ కుట్ర పన్నారని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. తనపై గెలవాలంటే తన నిజాయితీపై దాడి చేయాలని మోడీ భావించారంటూ మండిపడ్డారు. ఆదివారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద

-మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI. TELTEL/2022/83463 Tharangalu Daily News Paper

# కుటుంబానికో డిజిటల్ కార్డు

(మొదటి తరువాయి)

సంక్షేమ పథకాల లబ్ధిని ఆయా కుటుంబాలకు అందజేస్తామని పేర్కొన్నారు. దీంతోపాటు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ హెల్త్ ప్రొఫైల్ డిజిటల్ కార్డును ఇస్తామని చెప్పారు. ఇక అధికార పార్టీ శాసనసభ్యులుగా బాధ్యతతో మెలగాలని, అవినీతికి దూరంగా ఉండాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల బదిలీలు, ఇతర విషయాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డబ్బులు తీసుకోవడంతో వారిని ప్రజలు ఓడించారని తెలిపారు.

ఈ విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఎమ్మెల్యేలు సచివాలయానికి గుంపులు గుంపులుగా రావద్దని, క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి పని చేయాలని సూచించారు. అప్పుడే వారు మరోసారి గెలిపిస్తారన్నారు. ఆదివారం టీపీసీసీ నూతన అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సన్మానించేందుకు కాంగ్రెస్ శాసనసభాపక్షం సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఓ హోటల్‌లో సమావేశమయింది. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపా దాస్‌మున్షీ, ఇన్‌చార్జి కార్యదర్శులు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. తొలుత కొత్తగా టీపీసీసీ చీఫ్ మహేషకుమార్‌గౌడ్‌ను సీఎల్పీ సన్మానించింది. ఆ తర్వాత ఆయనను నియమించిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీకి ధన్యవాదాలు తెలుపుతూ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది.

**సమన్వయంతో ముందుకుసాగాలి..**

టీపీసీసీ చీఫ్‌కు సన్మానం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీని ఓడించాల్సిన చారిత్రక అవసరం ఉన్న సమయంలో టీపీసీసీ అధ్యక్షుడిగా మహేశ్‌గౌడ్ బాధ్యతలు చేపట్టారన్నారు. పార్టీ, ప్రభుత్వం సమన్వయంతో ముందుకెళ్లాలని, ప్రభుత్వ కార్యక్రమాలను పార్టీ నాయకత్వం ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. పార్టీ అనుబంధ విభాగాల్లో పనిచేసిన 36 మందికి నామినేటెడ్ పోస్టులు ఇచ్చామని, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పని చేసినందునే వారికి పదవులు ఇచ్చామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి కచ్చితంగా అవకాశాలు వస్తాయన్నారు. డీసీసీ అధ్యక్ష పదవులను కూడా ప్రజల్లో ఉన్న నాయకులకే ఇవ్వాలని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు సూచించారు. అధికారం కోల్పోయిన ప్రతిపక్షం.. అసహనంతో ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలకు పాల్పడుతోందని సీఎం అన్నారు. పార్టీ నేతలు వాటిని తిప్పికొట్టాలన్నారు. ఇన్‌చార్జి మంత్రులు వారానికి రెండుసార్లు జిల్లాల్లో పర్యటించాలని సూచించారు. బీసీ కులగణన చేయాలన్నది రాహుల్‌గాంధీ బలమైన ఆలోచన అని, ఆయన ఆలోచన మేరకు బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులను నియమించామని తెలిపారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలంటే కచ్చితంగా జనాభాను లెక్కించాల్సిందేనన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలుపై ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ సుప్రీంకోర్టు తీర్పును పూర్తిగా అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందని చెప్పారు.

# ఇండో-పసిఫిక్ ప్రాంతానికి నాలుగు కోట్ల వ్యాక్సిన్లు

(మొదటి తరువాయి)

క్యాన్సర్ మూన్‌షాట్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడీ ఈ హామీనిచ్చారు. అలాగే, క్యాన్సర్‌తో పోరాటంలో భాగంగా రేడియో థెరపీ చికిత్స, కెపాసిటీ బిల్డింగ్ వంటి సాయానికి మోడీ కట్టుబడ్డారు. ఈ 40 మిలియన్ల వ్యాక్సిన్ డోస్‌లు కోట్లాది మంది ప్రజల జీవితాల్లో ఒక ఆశాకిరణంగా మారుతుందని సమావేశంలో ప్రధాని అన్నారు. ఈ వ్యాధిపై పోరాడటానికి భారత్‌లో అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఇందులో ప్రతి ఒక్కరికీ మందులు తక్కువ ధరలో అందేలా చేసే ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకం ఉన్నదని చెప్పారు. "క్యాన్సర్ కేర్‌లో పని చేసే నిపుణులు భారత్ నుంచి ఈ సమావేశంలో పాల్గొన్నారు. వన్ ఎర్త్–వన్ హెల్త్ అనేది భారత విజన్. కాబట్టి, మూన్‌షాట్ చొరవ కింద నేను 7.5 మిలియన్ డాలర్ల విలువ (రూ.62.61 కోట్లకు పైగా) చేసే నమూనా కిట్స్, డిటెక్షన్ కిట్స్, వ్యాక్సిన్లకు నేను మద్దతు పలుకుతున్నాను" అని మోడీ అన్నారు. వ్యాధితో పోరాడటం కోసం భారత్ తన స్వంత వ్యాక్సిన్‌ను వృద్ధి చేసినట్టు ప్రధాని తెలిపారు. అలాగే, క్యాన్సర్ చికిత్సలో కృత్రిమ మేథ(ఏఐ)ను ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు అమెరికా అధ్యక్షుడు బిడెన్‌కు మోడీ కృతజ్ఞతలు తెలిపారు. ఇది సరసమైన, అందుబాటులో ఉండే, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందించాలనే మన భాగస్వామ్య లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో ఇండో–పరిఫిక్‌కు మనం క్వాడ్ వ్యాక్సిన్‌ను తీసుకెళ్లామనీ, దానికి తాను సంతోషిస్తున్నట్టు మోడీ చెప్పారు. గర్భాశయ క్యాన్సర్(సర్వైకల్ క్యాన్సర్) వంటి సవాళ్లను సంయుక్తంగా ఎదుర్కోవటానికి క్వాడ్‌లో మేం నిర్ణయించామన్నారు. క్యాన్సర్ కేర్ విషయంలో అన్ని దేశాల మద్దతు తప్పనిసరి అని ప్రధాని తెలిపారు. రోగులు, వైద్యులు, పరిశోధకులను ఏకం చేయటం ద్వారా క్యాన్సర్ పరిశోధనను వేగవంతం చేయటం కోసం మూన్‌షాట్ క్యాన్సర్ కార్యక్రమాన్ని తొలుత 2016లో నిర్వహించారు. ఆ తర్వాత 2022లో యూఎస్ అధ్యక్షుడు బిడెన్ ఈ ప్రయత్నాలను పునరుద్ధరించాడు. ఈ కార్యక్రమం ఇప్పటి వరకు ఐదు వేర్వేరు దేశాలకు 95 కార్యక్రమాలను, విధానాలను, వనరులను అందించింది. "ఇండో–పసిఫిక్‌లో సర్వైకల్ క్యాన్సర్ కారణంగా ప్రతి ఏడాదీ 1.50 లక్షల మంది మహిళలు చనిపోతున్నారు. మనం దానిని అలా జరగనివ్వద్దు. మనం నలుగురం (క్వాడ్ కూటమిలోని నాలుగు దేశాలు) గర్వించే ప్రజాస్వామ్య దేశాలం. మన ప్రజలకు మంచి, మరింత ఆశను అందించటం కోసం మనం కలిసి నడుస్తున్నాం. హెచ్‌పీవీ స్క్రీనింగ్, చికిత్సలకు 150 మిలియన్ డాలర్లకు పైగా (రూ.1253 కోట్లకు పైగా) ఖర్చు చేసేందుకు నాలుగుదేశాలు, ఈ కార్యక్రమానికి వచ్చిన నేతలు, అనేక సంస్థలు ముందుకు రావటం పట్ల నేను గర్వంగా భావిస్తున్నాను. వచ్చే ఏడాది నుంచి యూఎస్ నేవీ నుంచి వైద్యులు, నర్సులు ఇండో–పసిఫిక్ ప్రాంతంలో ఉండే వారి సహచరులకు సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్, వ్యాక్సినేషన్ నిర్వహణలో శిక్షణనిస్తారు" అని బిడెన్ తెలిపారు. క్వాడ్ సమ్మిట్ తర్వాత జరిగిన ఈ కార్యక్రమానికి అందరు ప్రపంచనేతలు హాజరయ్యారు.

# త్వరలోనే బీఆర్ఎస్ దుకాణం బంద్

(మొదటి తరువాయి)

కూడా తెలియదని ఎద్దేవా చేశారు. సీఎంపై కేటీఆర్ ఇచ్చిమొచ్చినట్లు మాట్లాడుతూ, రూ.8,888 కోట్లు దుర్వినియోగమయ్యాయని నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో జరిగిన నూతన వ్యవసాయ కమిటీ ప్రమాణ స్వీకార సభలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు, మునిసిపల్ చైర్మన్లు పోతున్నారని, ఆ బాధలోనే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. త్వరలోనే బీఆర్ఎస్ పార్టీ దుకాణం బంద్ కానుందన్నారు. తెలంగాణ ప్రజలను మోసం చేసింది మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులేనని ఆరోపించారు. రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసిన ఘనత ఆ పార్టీదేనన్నారు. కేటీఆర్ పచ్చి అబద్ధాలు చెబుతున్నారని, ప్రజాదరణ పొందుతున్న కాంగ్రెస్ పార్టీపై అభాండాలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. పదేళ్లు మునిసిపల్ శాఖ మంత్రిగా పని చేసిన కేటీఆర్ అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతోందని, 3 నెలలు ఎన్నికల కోడ్‌లోనే గడిచిందని చెప్పారు. తాము 6 నెలల్లో రూ.6 వేల కోట్ల అప్పులు చేశామని కేటీఆర్ అంటున్నారని, ఆ నిధులు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కుంభకోణం వల్లే మేడిగడ్డ ప్రాజెక్ట్ కూలిపోయిందన్నారు. దోపిడీ ఎక్కడ బయటపడుతుందోనన్న భయంతోనే అమెరికా వెళ్లి, ప్రభాకర్‌రావును ఇండియాకు రానివ్వడం లేదని ఆరోపించారు. దోచుకు తిన్నోడికి దోపిడీయే కనబడుతుందని, మీ కుటుంబంలా తాము దోచుకోవడం లేదని మంత్రి అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలనూ కాంగ్రెస్ పార్టీనే కైవసం చేసుకుంటుందని చెప్పారు. గత ప్రభుత్వంలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్, కవిత కలిసి రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసి రూ.2 లక్షల కోట్లు దోచుకున్నది. వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. హరీశ్‌రావు మల్లన్న సాగర్ ప్రాజెక్ట్‌ను తీసుకువెళ్లి ఆలేరును ఎడారిగా మార్చారని విమర్శించారు. యువతకు ఉపాధి కోసం ఫార్మాసిటీ అంటూ మోసం చేశారని ఆరోపించారు.

# హైడ్రా యాక్షన్

(మొదటి తరువాయి)

మునిసిపాలిటీలోని కిష్టారెడ్డిపేట, పటేల్‌గూడలో ప్రభుత్వ భూముల్లోని నిర్మాణాలను నేలమట్టం చేసింది. కూకట్‌పల్లి శాంతినగర్‌లోని నల్లచెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో, కిష్టారెడ్డిపేటలోని ఎకరంపైగా, పటేల్‌గూడలోని మూడు ఎకరాలకుపైగా విస్తీర్ణంలోని నిర్మాణాలను కూల్చివేసింది. ఒవెన్యూ, నీటి పారుదల, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో కలిసి హైడ్రా బృందం కూల్చివేతలు చేపట్టింది. మూడు ప్రాంతాల్లోని 8ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఆక్రమణలు, భవనాలు తొలగించినట్టు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. అయితే తమ సామాన్లను కూడా తీసుకునే సమయం ఇవ్వకుండా నిర్మాణాలు నేలమట్టం చేశారని బాధితులు లబోదిబోమన్నారు. అప్పులు చేసి చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే తాము హైడ్రా చర్యతో రూ.లక్షల్లో నష్టపోయి రోడ్డున పడ్డాయని ఆవేదన చెందారు

**కూకట్‌పల్లిలో 16 షెడ్లు నేలమట్టం..**

ఎప్పటిలానే ఉదయం 5గంటలకే యంత్రాలతో సహా వివిధ విభాగాల అధికారులు, హైడ్రా బృందాలు ఆయా ప్రాంతాలకు చేరుకున్నారు. భారీ పోలీస్ బందోబస్తు మధ్య కూల్చివేతలు ప్రారంభించారు. కూకట్‌పల్లి శాంతినగర్‌లోని నల్లచెరువు 27 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఈ చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లోని దాదాపు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో కొందరు వ్యక్తులు షెడ్లు నిర్మించి వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. కేటరింగ్ కోసం కిచెన్‌లు ఏర్పాటు చేశారు. ఇతరత్రా వ్యాపారాలూ సాగుతున్నాయి. వాటిలో పనిచేసే కార్మికులు ఉండేందుకు తాత్కాలిక నివాసాలు నిర్మించారు. ఫిర్యాదుల నేపథ్యంలో పలుమార్లు చెరువును పరిశీలించిన హైడ్రా అధికారులు.. నిర్మాణాలు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉన్నట్టు నిర్ధారణకు వచ్చారు.

సర్వే నంబర్లు 66, 67, 68, 69లోని 16 వాణిజ్య షెడ్లు, ప్రహరీ గోడలను నేలమట్టం చేశారు. ఇందులో ఐదు కేటరింగ్ షెడ్లు, మూడు ఫ్లెక్సీ ప్రింటింగ్ నిర్మాణాలు, రెండు టెంట్ హౌస్‌లు, ఆరు గోడౌన్లు ఉన్నాయి. ఒక టెంట్‌హౌసకు చెందిన గోడౌన్‌లో సామాను బయటకు తీయకుండానే నేలమట్టం చేశారు. కూల్చివేతలను ప్రారంభించగానే వ్యాపారులు, అక్కడ నివసించేవారు అడ్డుకునే ప్రయత్నం చేశారు. తమకు అన్యాయం చేయొద్దంటూ అధికారులకు మొర పెట్టుకున్నారు. అయితే అధికారులు వారికి నచ్చజెప్పేందుకు ప్రయత్నిస్తూనే కూల్చివేతలను కొనసాగించారు.

# చిరంజీవికి అరుదైన గౌరవం

(మొదటి తరువాయి)




రికార్డు దక్కింది. హైదరాబాద్‌లో నిర్వహించిన వేడుకలో గిన్నిస్ బుక్ ప్రతినిధులు, బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ ఈ అవార్డును చిరంజీవికి ప్రదానం చేశారు. ప్రముఖ దర్శకులు రాఘవేంద్రరావు, బి.గోపాల్, కోదండరామిరెడ్డి, గుణశేఖర్, బాబీతో పాటు నిర్మాతలు అల్లు అరవింద్, అశ్వనీదత్, శ్యామ్‌ప్రసాద్ రెడ్డి, సురేశ్ బాబు, జెమిని కిరణ్, మైత్రి రవిశంకర్, తమ్మారెడ్డి భరద్వాజ, కేఎస్ రామారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిరంజీవికి అభినందనలు తెలిపారు.

# బోనస్ కాదు....బోగస్

(మొదటి తరువాయి)

బోనస్‌ను పెంచి మొత్తం రూ.370 కోట్లు ఇచ్చింది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది 2014లో సింగరేణి రూ.1,060 కోట్ల లాభాలను ఆర్జించింది. అందులో 21 శాతం బోనస్‌గా ప్రకటించగా వచ్చిన రూ.102 కోట్లను ఒక్కో కార్మికునికి రూ.17 వేలు ఇచ్చాం. 2018–19లో రికార్డు స్థాయిలో లాభాలు వచ్చాయి. ఆ ఏడాది ఒక్కో కార్మికుడికి రూ.లక్ష చెల్లించాం. 2023లో రూ.2,222 కోట్ల లాభాల్లో రూ.1.60 లక్షలు బోనస్‌గా అందజేశాం. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో 60,369 మంది సింగరేణి కార్మికులకు రూ.2,780 కోట్ల లాభాలను బోనస్ ఇచ్చాం. కాని దానికి భిన్నంగా కాంగ్రెస్ సర్కార్ కార్మికులను మోసం చేసింది. డిప్యూటీ సీఎం చెప్పిన లెక్కల ప్రకారం ఈ ఏడాది సింగరేణి రూ.4,701 కోట్ల లాభాలను గడించింది. అందులో 33 శాతం వాటా (రూ.1,551కోట్లు) కార్మికులకు ఇచ్చామన్నారు. కార్మికులకు 33 శాతం వాటా ఇస్తే ఒక్కొక్కరికి రూ.3.70లక్షల లాభం రావాలి. కానీ ప్రభుత్వం రూ.1.90లక్షలు మాత్రమే బోనస్‌గా ప్రకటించింది. ఈ లెక్క ప్రకారం చూస్తే కేవలం 16.2శాతం లాభాల్లో వాటాగా ఇచ్చి, 33 శాతం అని మభ్యపెడుతున్నారు. ఇది ముమ్మాటికీ కార్మికులను దగా చేయడమే అవుతుంది. దీనిపై సీఎం నేరుగా సమాధానం చెప్పాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సింగరేణిని ప్రయివేటీకరణ చేయాలని చూస్తోందనీ, కాంగ్రెస్ దానికి సహకరిస్తోందని ఆరోపించారు. సింగరేణి లాభాల వాటాపై కార్మికులు స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.. సింగరేణి అధికార గుర్తింపు సంఘం ఏఐటీయూసీతో పాటు, సీపీఐ, బీజేపీ నేతలు ఈ అంశంలో స్పందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. టెండర్లపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి అమృత్ టెండర్లపై సిట్టింగ్ జడ్జి, లేదా సెంట్రల్ విజిలెన్స్ కమిషన్‌తో విచారణ జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ ఘాటుగా స్పందించారు. కేవలం రూ. రెండు కోట్ల లాభం ఉన్న కంపెనీకి రూ.1,000 కోట్ల కాంట్రాక్టు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా జరిగిన తప్పును ఒప్పుకొని జరిగిన టెండర్లను సీఎం వెంటనే రద్దు చేయాలని డిమండ్ చేశారు. అమృత్ నిధుల విషయంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజరు నుంచి మొదలుకొని ఒక్క ఎంపీ కూడా ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. ఫార్మాసిటీ రద్దు చేస్తున్నామనీ, సీఎంతో పాటు మంత్రి శ్రీధర్ బాబు మీడియాకు చెప్పి, న్యాయస్థానంలో మాత్రం అలాంటిదేమి లేదని తప్పుడు అఫిడవిట్ దాఖలు చేశారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం న్యాయస్థానాలను కూడా తప్పు దోవ పట్టిస్తున్నదని ఆరోపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకుని, అధికారికంగా మాత్రం చేర్చుకోలేదని చెబుతున్నారని దుయ్యబట్టారు.

# నాపై అవినీతిపరుడిగా ముద్రవేసే కుట్ర

(మొదటి తరువాయి)

జరిగిన 'జనతా కీ అదాలత్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'ప్రధాని మోడీ మాపై కుట్ర పన్నారు. నన్ను, (ఆప్ నేత) మనీశ్ సిసోడియాను అవినీతిపరులుగా నిరూపించేందుకు కుట్ర పన్నారు. మా ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నించారు' అని విమర్శించారు. పదేండ్లుగా నిజాయితీతో ఢిల్లీ ప్రభుత్వాన్ని నడిపానని కేజ్రీవాల్ తెలిపారు. 'సీఎం కుర్చీపై వ్యామోహం లేకపోవడం వల్లే రాజీనామా చేశా. డబ్బు సంపాదించడానికి కాదు, దేశ రాజకీయాలను మార్చేందుకే వచ్చా' అని అన్నారు. సీఎం పదవికి రాజీనామా చేసిన తాను మరికొద్ది రోజుల్లో సీఎం అధికార నివాసం నుంచి వెళ్లిపోతానని తెలిపారు. పదేండ్లపాటు సీఎంగా ఉండి కూడా ఢిల్లీలో తనకు సొంత ఇల్లు లేదన్నారు. మరోవైపు తనను అవినీతిపరుడని బీజేపీ అనడంతో బాధపడ్డానని కేజ్రీవాల్ ఆవేదన వ్యక్తం చేశారు. 'కేజ్రీవాల్ నిజాయితీ లేనివాడైతే ప్రజలకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు ఇచ్చేవాడా? పిల్లల కోసం స్కూళ్లు కట్టించేవాడా? ఆస్పత్రుల్లో వైద్యం ఉచితంగా అందించేవాడా?' అని ప్రశ్నించారు. 22 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉందని, వారు ఏ రాష్ట్రంలోనైనా ఉచిత విద్యుత్తు లేదా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారా? అని నిలదీశారు. 'నేను దొంగనా? నన్ను జైలుకు పంపిన వ్యక్తులు దొంగలా?' అని ప్రశ్నించారు.

# ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలిరండి

**-మాజీ చీఫ్ విప్,బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్...**



**తరంగాలు ప్రతినిధి /హన్మకొండ :** నేడు అనగా 23 సోమవారం రోజున భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులతో కలిసి హైదరాబాద్ లోని లేబర్ కమిషనర్ ఆఫీసు ముందు ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలిరావాలని మాజీ చీఫ్ విప్,బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు.ఆదివారం వడ్డేపల్లి నివాసంలో భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులతో దాస్యం వినయ్ భాస్కర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగ కార్మిక జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు నిరసన తెలుపనున్నట్లు తెలియజేశారు.భవన నిర్మాణ రంగ కార్మికుల డిమాండ్స్ న్యాయమైనవని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వోద్దని, ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు కార్మికులకు నేరుగా అందించాలని డిమాండ్ చేశారు.వలస కార్మికుల చట్టాలను రాష్ట్ర వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలు చేయాలన్నారు.వెల్ఫేర్ బోర్డు అడ్వైజరి కమిటీని కార్మిక సంఘాల ప్రతినిధులతో నియమించాలి.బోర్డు నిధులు దుబారా కాకుండా ఖర్చు చేయాలి ఇతర శాఖలకు బోర్డు నిధులు మళ్ళించరాదని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన 1 లక్ష మోటారు సైకిల్స్ ను కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా గత ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం కేటాయించిన కార్మిక భవనాల స్థలాలలో నిర్మాణాలు చేపట్టాలని కోరారు. కార్మికులు ప్రమాద మరణానికి 10 లక్షలు,సహజ మరణానికి 5 లక్షలు,దహన సంస్కారాల ఖర్చు, ప్రసూతి, వివాహ కానుకలను రూపాయలు 1లక్షకు పెంచాలని డిమాండ్ చేశారు.కేంద్ర చట్టంలో ఉన్న పెన్షన్,పిల్లలకు స్కాలర్షిప్లు, గృహవసతి, కార్మిక అడ్డాలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు.పెండింగ్ లో ఉన్న వేలాది క్లెయిమ్స్ కు వెంటనే నిధులు విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న ఏ ఎల్ ఓ. డి సి ఎల్ .జూనియర్ అసిస్టెంట్. పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు కోటి రూపాయల పైన వ్యయంతో నిర్మించే నిర్మాణ లపై రెండు శాతం సెస్ వసూలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్టి యు, టీబీఎన్ఆర్కేఎస్ నాయకులు ఇంజాల మల్లేశం, నాయిని రవి ,తేలు సారంగపాణి,పాలడుగుల శివకుమార్,సిరికొండ బిక్షపతి, పానుగంటి కొండన్న, ప్రసాద్, చార్లెస్ బాబు, శ్యామ్ తదితరులు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నాయి.

## శ్రీనివాస్ చిత్ర పటానికి ఝాన్సి రాజేందర్ రెడ్డి నివాళి



**తరంగాలు /పెద్దవంగర:** పెద్దవంగర మండలం పోచంపల్లి గ్రామంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కోటగిరి శ్రీనివాస్ శనివారం మృతి చెందాడు.విషయం తెలుసుకున్న నియోజకవర్గం ఇంచార్జి ఝాన్సి రాజేందర్ రెడ్డి శ్రీనివాస్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు కేతినేని నిరంజన్ రెడ్డి, విజయపాల్ రెడ్డి, మురళి, పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు,మహిళ నాయకులు,తదితరులు, ఉన్నారు.

## తిరుపతి మహాప్రసాదం కల్తీ చేసిన వ్యక్తులను వెంటనే శిక్షించాలి.

**-టీటీడీపీ రాష్ట్ర నాయకులు పోగుల సైదులు గౌడ్.లి**




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** పరమ పవిత్రమైన తిరుపతి లడ్డూ తయారీలో జంతు కొవ్వును వాడారనే విమర్శలు భక్త సమాజాన్ని తీవ్రంగా కలచివేస్తుందని టీటీడీపీ రాష్ట్ర నాయకులు పోగుల సైదులు గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, టీటీడీ మాజీ చెర్మెన్లు వై.వి సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి,మాజీ ఈఓ దర్మారెడ్డిలు శిక్ష అనుభవించక తప్పదని అన్నారు.తిరుమల శ్రీవారు ప్రపంచ వ్యాప్తంగా కోట్ల మంది భక్తులకు ఇలవేల్పు , స్వామి ప్రసాదాన్ని ప్రతిభక్తుడు పరమ పవిత్రంగా స్వీకరించడమే కాక,ఆత్మీయులకు శ్రీవారి ఆశీస్సులు లబించాలని పంచిపెట్టడం ఆచారంగా వస్తోందని ,ప్రసాదం విషయంలో నాణ్యతతో పాటు పవిత్రత కీలకం అటువంటి మహా ప్రసాదం అపవిత్రం చేయడానికి చేసిన కుట్రనా లేకపోతే డబ్బులు దండుకోవాలని చేసిన ప్రయత్నమా అనే కోణంలో దర్యాప్తు చేసి ఇలా పవిత్రతకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిన మాజీ పాలక సభ్యులు, అందుకు సహకరించిన నాయకులు, అధికారులపై చర్యలు తీసుకొని హిందూ మత విశ్వాసంపై నమ్మకం తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్ట పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**-ప్రతి జర్నలిస్ట్ కి టీ జే యూ అండగా ఉంటుంది**

**-తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా**






**తరంగాలు,ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని స్థానిక ఎం ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా స్థాయి సమావేశానికి టీ జే యూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశం ఆత్మకూరు(ఎం)మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆత్మకూరు(ఎం)మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహిస్తున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని ప్రతి జర్నలిస్ట్ కి టీ జే యూ అండగా ఉంటుందని అన్నారు . జిల్లాలో జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ టీ జే యూ అని రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద రావు సారధ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఆయా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల సాధనకు కృషి చేస్తున్నారని అన్నారు. జిల్లాలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ గృహ పథకంలో ఇల్లు కట్టించి ఇవ్వాలని, జర్నలిస్టులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని , జర్నలిస్ట్ లకు గౌరవ వేతనం కూడా ఇవ్వాలని,జర్నలిస్టుల కుటుంబాలకు కార్పొరేట్ ఉచిత వైద్య సదుపాయాలు అందించాలని కోరారు. 50 సంవత్సరాలు పైబడిన ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు రూ.15 వేల పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. సమావేశం అనంతరం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీ జే యూ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు , టీ జే యూ జిల్లా మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ రెడ్డి , టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , టీ జే యూ మండల అధికార ప్రతినిధి పొన్నగాని సతీష్ గౌడ్ , టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ , టీ జే యూ మహిళా విభాగం మండల కన్వీనర్ దంతూరి సుమలత గౌడ్ , టీ జే యూ మండల కోశాధికారి కట్టెకోల రమేష్ , టీ జే యూ మండల సహాయ కార్యదర్శి పానుగంటి బాల గంగాధర్ , టీ జే యూ మండల కార్యవర్గ సభ్యులు గుర్రం సురేష్ , వస్తుపుల నరేష్ , నోముల మల్లేష్ గౌడ్ , నోముల క్రాంతి గౌడ్ , టీ జే యూ గుండాల మండల అధ్యక్షులు సురారపు నరేష్ , టీ జే యూ మండల ఉపాధ్యక్షులు పొన్నగాని యాదగిరి , టీ జే యూ మండల కార్యదర్శి సూదగాని హరికృష్ణ , టీ జే యూ మండల కార్యవర్గ సభ్యులు చిలుకూరి మోహన్ , సూరిగళ్ల రమేష్ , టీ జే యూ అడ్డగుడూర్ మండల అధ్యక్షులు చింత సుధాకర్ , టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి కాటుకురి వేణు , టీ జే యూ తుర్కపల్లి మండల అధ్యక్షులు షేక్ బురాన్ , టీ జే యూ మండల కార్యవర్గ సభ్యులు పిడుగు బాబు , టీ జే యూ మోట కొండూరు మండల ఉపాధ్యక్షులు అక్బర్ , టీ జే యూ మోత్కుర్ మండల కమిటీ సభ్యులు చింతల నర్సయ్య , జక్కుల పరుష రాములు , తదితరులు పాల్గొన్నారు .

## వడ్డర ఓబన్న విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తా

**-పిట్ల మల్లేష్ వడ్డెర**





**కుత్బుల్లాపూర్ తరంగాలు** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం జీడిమెట్ల మల్లికార్జున గుట్టలో వడ్డెర ఓబన్న విగ్రహానికి తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేయిస్తానని తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా నియమితులైన పీట్ల మల్లేష్ హామీ ఇచ్చారు.ఆదివారం జీడిమెట్ల మల్లికార్జున గుట్టకు చెందిన వల్లెపు శ్రీను, అలకుంట్ల హనుమయ్య, ముదంగుల హనుమంతు, గోదెండ్ల పరమేష్, వల్లెపు యాదయ్య, రేపని ఎల్లయ్య తదితరులు తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ లో రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా పీట్ల మల్లేష్ ఎన్నికైన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసారు.అలాగే మల్లికార్జున గుట్టలో వడ్డేర ఓబన్న విగ్రహం ఏర్పాటు చేయాలని అనుకుంటున్నామని వారికి వివరించగా వెంటనే స్పందించి వడ్డేర ఓబన్న విగ్రహం తాను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్ తో కలిసి రాజేంద్ర నగర్ వేముల శ్రీనుని కలిసి సంఘం ఈవిషయాలపై చర్చించారన్నారు.ఒడ్డెర ఓబన్న విగ్రహాన్ని తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చిన పిట్ల మల్లేష్ కు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక వడ్డెర సంఘం నాయకులు తమ ప్రాంతంలో వడ్డేర ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటుకు కృషి చేయాలని వడ్డెర్ల కోసం తెలియని వారి కూడా తెలిసే అవకాశం ఉందని, ప్రతి వడ్డెర నాయకులు ఈ విషయంపై స్పందించాలని, ఓబన్న విగ్రహం కోసం ప్రయత్నాలు చేయాలని కోరుకుంటున్నామని తెలిపారు.

## మృతురాలు కుటుంబానికి 50 కిలోల బియ్యం అందచేత

**-తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన పాల బాలమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు గత వారం రోజుల క్రితం మృతి చెందాగా మృతురాలు కుటుంబానికి కీర్తి శేషులు కామ్రేడ్ ఎరుకల కుమారస్వామి గౌడ్ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ 50 కిలోల బియ్యాన్ని ఆదివారం నాడు మృతుని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కొండం నాగ రాజు గౌడ్, కులం పెద్ద మనిషి కొండం నరసింహులు గౌడ్,కొండం వెంకటేష్ గౌడ్, బైరి వెంకటేష్ గౌడ్,పాల జెమ్మయ గౌడ్,పాల నరసింహులు గౌడ్,పాల సత్తయ్య గౌడ్,పాల రమేష్ గౌడ్,పాల చంద్రయ్య గౌడ్, పాల భాస్కర్ గౌడ్, బత్తిని భాస్కర్ గౌడ్, మరియు మృతరాలు కుటుంబ సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## చుంచు దేవరాజ్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

**-యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 345వ రోజు అన్నదాన కార్యక్రమం.**



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో హనుమకొండ మండలం,దేవన్నపేట గ్రామానికి చెందిన చెందిన చుంచు అరవింద్-నాగలక్ష్మి దంపతుల కుమారుడు చుంచు దేవరాజ్ పుట్టినరోజు సందర్భంగా చుంచు అరవింద్ -నాగలక్ష్మి దంపతుల సహకారంతో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల ఆటోనగర్ , వరంగల్ లో ఉన్న చిన్నారులకు 345వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చుంచు అరవింద్-నాగలక్ష్మి ,చుంచు దేవరాజ్ ,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ),కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్,అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్, సృజన,జ్యోతి , భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు,ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ),ఊరటి రవికుమార్,యాద రవి కుమార్,చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్,మోడెం రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కుల సంఘాల భవనాలు నిరుపేదలకు ఆసరాగా ఉండాలి

**-బి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి
మిర్యాలగూడ పట్టణంలోని షాబునగర్ లో ఉన్న గౌడ సంఘం భవన నిర్మాణం ఆగిపోవడంతో, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఆదివారం భవన పునర్నిర్మాణం కోసం 10 లక్షల రూపాయల ప్రత్యేక నిధులు మంజూరు చేశారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో భవన పునర్నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, భవనం పునర్నిర్మాణానికి తమ సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారుఈ సందర్భంగా మాట్లాడుతూ, గౌడ కులస్తులు ఐకమత్యంతో ఉండాలని, కుల సంఘాల భవనాలను కేవలం మీటింగ్ ల కోసం మాత్రమే కాకుండా, నిరుపేద కుటుంబాలకు ఆసరాగా వాటిని వినియోగించాలని సూచించారు. ప్రత్యేకంగా పేద కుటుంబాల వివాహాలు, శుభకార్యాలు నిర్వహించేందుకు ఈ భవనాలు సద్వినియోగం కావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ కౌన్సిలర్స్ కుల సంఘాల నాయకులు కూడా పాల్గొన్నారు.

# దివంగత బొమ్మరబోయిన రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించిన...


**-నల్లమోతు భాస్కర్ రావు**



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి
మిర్యాలగూడ అడవిదేవులపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, దివంగత బొమ్మరబోయిన రామారావు ప్రథమ సంవత్సరీకరం సందర్భంగా చిట్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన వారి విగ్రహాన్ని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామారావు సేవలను స్మరించుకుంటూ, ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ నల్లగొండ జిల్లా వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, నల్లగొండ జిల్లా మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ ఏఎంసీ వైస్ ఛైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, మాజీ ఎంపిపి ధనావత్ బాలాజీ నాయక్, మాజీ జెడ్పీటీసీ లు కుర్రా సేవ్య నాయక్, అంగోతు లలిత హాతీరాం నాయక్, కొత్త మర్రెడ్డి, కుర్రా శ్రీను, మాజీ ఏఎంసీ డైరెక్టర్లు బండి వెంకటేశ్వర్లు, పోలు నాగార్జున, కందుల నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ కొర్ర కాంతి కృష్ణాకాంత్, పేర్ల లింగయ్య, బాల లక్ష్మీ సత్యనారాయణ, కనిగిరి శ్రీను, బొమ్మరబోయిన రామారావు సతీమణి, తాజా మాజీ సర్పంచ్ బొమ్మరబోయిన నాగేంద్రమ్మ, భీమా, స్వామి, సీతారామయ్య, కేశబోయిన కొండలు, అంకాల కాశయ్య, బొమ్మరబోయిన నాగేశ్వర రావు, బొమ్మరబోయిన గోపాలకృష్ణ, మధు, నాగరాజు, రమావత్ వినోద్, బాల సైదులు తదితరులు పాల్గొన్నారు.వారి సేవలు:రామారావు మండలంలో బి ఆర్ ఎస్ పార్టీని బలపర్చడంలో, గ్రామీణ అభివృద్ధికి విశేష కృషి చేశారు.

# ప్రమాదవశాత్తూ మరణించిన కార్యకర్తల కుటుంబాలకు కొండంత అండ

**-మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు**



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి
మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో గల అడవిదేవులపల్లి మండలం ముధిమాణిక్యం గ్రామానికి చెందిన గువ్వల పెద్ద సైదయ్య బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉన్నారు.. వారు ఇటీవలే ప్రమాదవశాత్తూ మరణించారు. అందులో భాగంగా వారి కుటుంబానికి గువ్వల లక్ష్మమ్మ పేరు మీద బి ఆర్ ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి 2 లక్షల రూపాయలను మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మంజూరు చేయించారు. అట్టి చెక్కును మండల ప్రజాప్రతినిధులతో కలిసి ఈ రోజు లబ్దిదారురాలైన గువ్వల లక్ష్మమ్మ కు అందించడం జరిగినది. కార్యక్రమములో డిసిఎంఎస్ నల్లగొండ జిల్లా వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, నల్లగొండ జిల్లా మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ ఏఎంసీ మాజీ వైస్ ఛైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, మాజీ ఎంపిపి ధనావత్ బాలాజీ నాయక్, మాజీ జెడ్పీటీసీ లు కుర్రా సేవ్య నాయక్, అంగోతు లలిత హాతీరాం నాయక్, నాయకులు కొత్త మర్రెడ్డి, బండి వెంకటేశ్వర్లు, పోలు నాగార్జున, పిల్లి సింగన్న, మధు. శ్రీను, చిన్నా, కట్టేబోయిన నాగరాజు, రమావత్ వినోద్, ఆంజనేయులు, గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు..

# బీజేపీలో సభ్యులమై వికసిత భారతాన్ని నిర్మిద్దాం...





**-బిజెపి రాష్ట్ర నాయకులు,మాజీ ఎమ్మెల్యే శాసనసభ్యులు అరూరి రమేష్...**

తరంగాలు ప్రతినిధి/ములుగు:
ఈ దేశాన్ని అభివృద్ధిలో, ప్రజా సంక్షేమంలో ప్రథమ స్థానంలో నిలపడానికి భారతీయ జనతా పార్టీలో సభ్యులమై వికసిత భారతన్ని నిర్మిద్దామని బిజెపి రాష్ట్ర నాయకులు,వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ పిలుపునిచ్చారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం పాలంపేట గ్రామంలో గల ప్రపంచ వారసత్వ హోదా (యునెస్కో) గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని కేంద్ర పశుసంవర్ధక,పాడి పరిశ్రమ మరియు మైనారిటీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జార్జ్ కురియన్ తో కలిసి బిజెపి రాష్ట్ర నాయకులు,వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ దర్శించుకున్నారు. అనంతరం ఎం ఆర్ ఫంక్షన్ హాల్



నందు భారతీయ జనతా పార్టీ భూపాలపల్లి, ములుగు జిల్లాల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మంత్రి జార్జ్ కురియన్ తో కలిసి అరూరి రమేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో రాబోయే రెండు నెలలు కార్యకర్తలందరూ కష్టపడి సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు.కింది స్థాయిలో ప్రజాప్రతినిధులను గెలిస్తేనే పార్టీ బలం పెరుగుతుందన్నారు.ప్రజలను నేరుగా కలిసే అవకాశం ఉన్న సమయం సభ్యత్వనమోదు కార్యక్రమం,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించడం ద్వారా తెలంగాణలో బీజేపీని మరింత బలోపేతం చేసుకోవచ్చని, దానికి పార్టీ సభ్యత్వాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. కార్యకర్తల సహకారంతో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం అన్ని గ్రామాలలో విజయవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు.సభ్యత్వ నమోదు కోసం 8800002024 నంబర్ కి మిస్ కాల్ ఇచ్చి తద్వారా మీ యొక్క వివరాలు పొందుపరిచి భారతీయ జనతా పార్టీ సభ్యులు కాగలరని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీ గరికపాటి మోహన్ రావు , క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ధర్మారావు, రాష్ట్ర సభ్యత్వ ప్రముఖ కేవీఎల్ఎన్ రాజు, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నిషిధర్ రెడ్డి, ములుగు జిల్లా అధ్యక్షులు బలరాం, జిల్లాల పదాధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన...

**-టెస్కబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**





తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:
వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామానికి చెందిన ఆర్టీసీ కార్మికుడు ఇలాసాగరం రవీందర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.అదేవిధంగా ఐనవోలు మండలం లింగమోర్రి గూడెం గ్రామానికి చెందిన బుర్ర శ్రీహరి సతీమణి సరిత అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు వరంగల్ ఎంజీఎం మార్చురీ వద్దకు వెళ్లి వారి పార్థివ దేహాలకు నివాళులు అర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.వీరి వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.


# నేడు సిఐటియు ఆధ్వర్యంలో బ్లాక్ డే

**-కొత్త చట్టాల ప్రతుల దగ్ధం**




తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నూతన కార్మిక చట్టాలను వ్యతిరేకిస్తూ నేడు సోమవారం అన్ని పట్టణ మండల, పారిశ్రామిక కేంద్రాలలో కొత్త చట్టాల ప్రతుల దగ్ధం, నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి తెలిపారు ఆదివారం స్థానికంగా లారీ డ్రైవర్ యూనియన్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం సంఘాలు ఏర్పాటు చేసుకుంటారని ముఖ్యంగా వారి సమస్యలను పరిష్కరించుకోవడంతో పాటు ప్రభుత్వం నుంచి అందే పథకాలు సౌకర్యాలు పొందేందుకు వీలుంటుందన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం అన్ని కార్మిక చట్టాలను రద్దుచేసి కేవలం నాలుగు కార్మిక చట్టాలను తీసుకువచ్చిందని వాటి ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తించకుండా పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలకు వ్యతిరేకంగా నేడు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు కోమల నరసింహ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు సత్యనారాయణ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# భారత సేవా రత్న అవార్డు అందుకున్న డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్...



తరంగాలు/ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి:
హైదరాబాద్ కోఠి తెలంగాణ సాంస్కృతి భవన్లో లో ఆదర్శ కళానిలయం 28 వార్షికోత్సవం చైర్మన్ చీరాల ప్రకాష్ అధ్యక్షతన ఆదివారం జరిగింది.ఈ సందర్బంగా సేవారత్న అవార్డును తెలంగాణ రాష్ట్ర గొర్రెల,మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ కు ముఖ్య నాయకుల చేతుల మీదుగా ఐపీఎస్ మోహన్ రెడ్డి,సినీ నటుడు రాజేందర్,దైవ జ్ఞాన శర్మ,జబర్దస్త్ టీం అప్పారావు, వినోద్,నవీన్, గణేష్ రెడ్డి, మోహన్ చేతుల మీదుగా డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ కు అందజేశారు.అనేక సామాజిక సేవలు చేస్తూ గౌరవ డాక్టరేట్ రెండుసార్లు తీసుకున్న సందర్భంగా సేవా రత్న అవార్డును అందించడం జరిగిందని చైర్మన్ చేరాల ప్రకాష్ తెలిపారు.

# ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లను సన్మానించిన ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెసు పార్టీ కమిటీ





తరంగాలు, ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ లుగా ప్రమాణ స్వీకారం చేసిన అయిన్ల చైతన్య మహేందర్ రెడ్డి మరియు పచ్చిమట్ల మదార్ గౌడ్ లను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి,పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య, తాజా మాజీ సర్పంచ్ జెన్నాయికోడే నగేష్, మండల మత్స్యశాఖ అధ్యక్షులు ఎద్దు వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, నాయకులు పరకాల అంజయ్య ,తవిటి మురళి, మురారిశెట్టి రాజు, కోరే మల్లేశం, పరకాల భాస్కర్, తవిటి వెంకటేశ్వర్లు, గడ్డం హరీష్, చేపూరి సాయి సోమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# బంధువులకు దోచిపెట్టిన చరిత్ర బీఆర్ఎస్ ది

**-కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ ఖండన**

**తరంగాలు ప్రతినిధి/ హైదరాబాద్:** కేంద్ర పథకమైన అమృత్ టెండర్లలో అక్రమాలు జరిగాయని కేటీఆర్,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బామ్మర్ది కథను సృష్టించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బద్మాష్ నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు.బామ్మర్దులను, బంధువులను బాగు చేసిన చరిత్ర, బీఆర్ఎస్ పార్టీది , కేసీఆర్ ది , కేటీఆర్ ది అని ఈ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అన్నారు.గెలిపించిన ప్రజలను వదిలేసి, బంధువులకు దోచిపెట్టిన బీఆర్ఎస్ ను మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లోనే ప్రజలు తిరస్కరించారని,పార్లమెంట్ ఎన్నికల్లోనైతే ఒక్క సీటు కూడా ఇవ్వకుండా అడ్రస్ గల్లంతు చేశారని గుర్తుచేశారు. ఇక ఈ రాష్ట్రంలో బీఆర్ఎస్ కు భవిష్యత్తులేదని తెలిపోవడంతో, కేటీఆర్ నోటికొచ్చిన అబద్ధాలాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆరోపించారు.బీఆర్ఎస్ ప్రజలకు దూరమైన ప్రభుత్వమైతే... కాంగ్రెస్ ప్రజలకు దగ్గరైన ప్రభుత్వం అని గుర్తుంచుకో కేటీఆర్ అన్నారు.రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో పరిష్కరిస్తూ ప్రజలకు దగ్గరవుతున్నదన్నారు.దీంతో ప్రజల్లో రేవంత్ రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కేటీఆర్ చవకబారు ప్రకటనలు చేస్తున్నారని అన్నారు.పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరినందుకు నజరానాగా పాలమూరు రంగారెడ్డి వర్కులు ఇస్తే అవి ఆయన అల్లుడు సృజన్ రెడ్డి చేసింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాకముందే సృజన్ రెడ్డికి - కేటీఆర్ కు మధ్య వ్యాపార సంబంధాలు ఉన్న విషయం వాస్తవం కాదా?కేటీఆర్ కు ఉన్న బినామీల్లో సృజన్ రెడ్డి ఒకరన్న సంగతి తెలంగాణ ప్రజలందరికీ తెలుసు అన్నారు.అమృత్ టెండర్లలో సృజన్ రెడ్డి కంపెనీకి టెండర్ వచ్చిందని కేటీఆర్ ఆరోపణలు చేస్తున్నారు



అయితే టెండర్లు పిలిచినప్పుడు ఆర్థికంగా సాంకేతికంగా అనుభవం ఉన్న కంపెనీలు టెండర్లలో పాల్గొంటాయి కదా..స్టార్ టాప్ కంపెనీలు ఆర్థికంగా ఉండి సాంకేతిక అనుభవము లేని కారణంగా సాంకేతికంగా అనుభవం కలిగిన కంపెనీలతో జాయింట్ వెంచర్ పెట్టుకొని టెండర్ల లో పాల్గొంటారు అనే సంగతి కేటీఆర్ కు తెలియదా? అన్నారు.కేవలం రాజకీయ దురుద్దేశంతోనే రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.కేటీఆర్ గుర్తుంచుకో... అవినీతి నిరోధక చట్టం, సెక్షన్లు అని పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నావు... ఆ సెక్షన్లన్నీ మీకు మీ కుటుంబానికి వర్తిస్తాయి. మిమ్మల్ని ప్రాసిక్యూట్ చేసే రోజు దగ్గర్లోనే ఉంది అన్నారు. కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న కాలంలో హెచ్ఎండిఏ పరిధిలో ఎన్ని భూములను కన్వర్షన్ చేశారు? ఎన్ని బహుళ అంతస్తుల భవనాలకు అనుమతులు ఇచ్చారో అందరికీ తెలుసు.ఈ అనుమతుల్లో జరిగిన అక్రమాలపై సీబీసీఐడీ విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎన్ని అక్రమాలు జరిగాయో, మీ కుటుంబం ఎంత అవినీతికి పాల్పడిందో చెప్పాలంటే.. 'రాస్తే రామాయణం వింటే మహాభారతం అంత కథ ఉంటుందన్నారు.బీఆర్ఎస్ పాలనలో మీరు దేవుళ్లను కూడా వదిలిపెట్టలేదు కదా..వెయ్యి కోట్ల రూపాయల యాదాద్రి పునర్నిర్మాణ పనులను ఏఅనుభవం లేని సినిమా ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయితో జరిపించింది మీరే కదా?మల్టీ నేషనల్ కంపెనీ ఆర్కిటెక్ట్ నిపుణులతో యాదాద్రి పనులు చేయాల్సి ఉండగా... చిన జీయర్ స్వామి కళ్లల్లో ఆనందం కోసమే ఆనందసాయికి అప్పజెప్పారు కదా..? అందులో మీరెంత తిన్నారు..? పైగా, అతనికి మీరు 30 కోట్ల రూపాయలు ఎందుకు చెల్లించారని మేం ప్రశ్నిస్తున్నానన్నారు.యాదాద్రి దేవాలయ పనుల్లో జరిగిన అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని మేం కోరుతున్నాం. యాదాద్రి దేవాలయ పునర్నిర్మాణ పనుల్లో ఎటువంటి అనుభవం లేని వ్యక్తి చేత ఆర్కిటెక్ట్ పనులు చేయించడం ఎంతవరకు సమంజసం అని కేటీఆర్ ని అడుగుచున్నాము కేవలం జీయర్ స్వామి మెప్పుకోసం ఆనంద సాయి అనే సినిమా సెట్టింగులు వేసే వ్యక్తికి పనులు అప్పజెప్పి దాదాపు 30 కోట్ల రూపాయలు చెల్లించడం అవినీతి కాదా అని అడుగుతున్నాం యాదాద్రి దేవాలయ పనుల్లో జరిగిన అవకతవలపై దేవాదాయ శాఖ ఉన్నత స్థాయి విచారణ జరపాలని కోరుచున్నాము.మీ పాలనలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు కాబట్టే అవినీతి నిరోధక చట్టం కింద మీ చెల్లెలు ఎమ్మెల్సీ కవిత జైలుకు వెళ్లింది నిజం కాదా?బీజేపీ - బిఆర్ఎస్ రహస్య మిత్రులు అనడానికి కవితకు బెయిల్ రావడమే నిదర్శనం.గతంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి రాజ్యసభలో అవసరమున్న బిల్లులకు మద్దతు ఇచ్చింది మీరు కాదా? అని అడుగుతున్నాం.రాజకీయ లబ్ధి కోసం ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తే ఊరుకోం మీకు చేతనైతే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవాలే తప్ప.. సీఎం రేవంత్ రెడ్డిపై తప్పుడు విమర్శలతో రాజకీయ పబ్బం గడుపుతామంటే ఇకపై నడవదని హెచ్చరిస్తున్నాం. కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో జరిగిన పనులపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే సమగ్ర విచారణ జరిపి ప్రజల ముందు వాస్తవాలను ఉంచాలని కోరారు.

## గంగిశెట్టి రమేష్ కుమార్ కు ఘన సన్మానం



**తరంగాలు ప్రతినిధి/ రాయపర్తి:** రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గంగిశెట్టి రమేష్ కుమార్ ఇటీవల జరిగిన ఎన్నికలలో పి ఆర్ టి యు టి ఎస్ పెద్ద వంగర మండలం అధ్యక్షునిగా ఎన్నిక అయ్యారు.ఈ సందర్భంగా రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.లఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పెద్దలు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,గబ్బేట యాకయ్య, గబ్బేట కొమురయ్య,అశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి,బాధ సుధాకర్, బాధ రవి, కోలా సంపత్, మోహన్ రెడ్డి,కనుకుట్ల యాకయ్య, ఈరెడ్డి శేఖర్ రెడ్డి,కోలా లక్ష్మణ్, బాధ ప్రశాంత్, తీర్మాల్, మధుకర్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కొమురయ్య పార్థివదేహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి నివాళి...



**తరంగాలు ప్రతినిధి/పాలకుర్తి:** పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామం మాజీ పాక్స్ ఛైర్మెన్ కూస భాస్కర్ రెడ్డి తండ్రి కూసా కొమురయ్య నిమ్స్ హాస్పిటల్ లో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాస్పిటల్ కి వెళ్లి వారి భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట కోదూరు చిత్తరంజన్ రెడ్డి, కుందూరు సాయిరాం రెడ్డి తదితరులు ఉన్నారు.

## బాక్సింగ్ టోర్నమెంట్లలో పతకాలు సాధించిన ఫరిహా, సోఫియాన్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
హైదరాబాద్ రాజీవ్ గాంధీ డిఎస్ఏ బాక్సింగ్ ట్రైనింగ్ సెంటర్‌లో కోచ్ రవీందర్ గౌడ్ శిక్షణలో ఉన్న ఎస్.కె. ఫరిహా, ఎస్.కె. సోఫియాన్ ఇద్దరు ప్రతిభావంతులు బాక్సింగ్ విభాగంలో పతకాలు సాధించారు. కేంద్రీయ విద్యాలయాల (కె.వి) నేషనల్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో పాల్గొన్న ఫరిహా, ఉత్తర ప్రదేశ్‌లోని ఝాన్సీలో జరిగిన ఈ పోటీలో తన ప్రతిభ కనబరుచి బ్రాంజ్ మెడల్ అందుకుంది. అదేవిధంగా, పంజాబ్‌లో జరిగిన మరో నేషనల్ టోర్నమెంట్‌లో తన ప్రతిభను చాటింది. దీంతో పాటు, హైదరాబాద్‌లో జరిగిన టపీసా సబ్ జూనియర్ ఓపెన్ టోర్నమెంట్‌లో పాల్గొన్న ఎస్.కె. సోఫియాన్ సిల్వర్ మెడల్ సాధించింది. ఈ విజయాలను గుర్తిస్తూ జిల్లా క్రీడల అధికారి (డి ఎస్ ఓ) విష్ణు అభినందనలు తెలిపారు. రవీందర్ గౌడ్ శిక్షణతో మరిన్ని విజయాలను సాధించాలని కోరుతూ, కోచ్‌ను కూడా అభినందించారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఏ సూపర్డెంట్ కిరణ్, మాజీద్ కూడా పాల్గొన్నారు.

## యాదగిరి శ్రీలక్ష్మీ నర్సింహ్మా స్వామిని దర్శించుకున్న మంత్రులు,తుమ్మల,కోమటిరెడ్డి , ప్రభుత్వ విప్ బీర్ల, ఎంపీ చామల



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా యదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారిని ఆదివారం రోజు ఉదయం తెలంగాణ వ్యవసాయ సహకార, చేనేత శాఖ జిల్లా ఇంఛార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్టకు చేరుకున్న మంత్రులకు,ఎంపీకి ఘన స్వాగతం పలికిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.

# 30న సచివాలయం ముట్టడి

**-వేలాదిగా తరలిరండి...**
**-ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ ...**



**తరంగాలు/ ఉమ్మడి ఆదిలాబాద్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈ 30న చలో సచివాలయం కరపత్రాలను అల్ ఇండియా ఎస్సి ఎస్టీ అడ్వకేట్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుల రాజలింగంతో కలిసి ఎస్సి,ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ విడుదల చేశారు.అనంతరం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ మాట్లాడుతూ ఆగస్టు 1న సుప్రీం కోర్టు ఇచ్చినటువంటి ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ తీర్పు భారత అత్యున్నత న్యాయస్థానం అయిన భారత సుప్రీం కోర్టు కేంద్రంలో ఉన్నా బిజెపి నరేంద్ర మోడి సర్కార్ రాశిచ్చినటువంటి స్క్రిప్ట్ అని రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ అన్నారు.ఇది కేవలం మాల,మాదిగల లొల్లికాదు మొత్తం దళిత జాతుల సమస్య అన్నారు. భారత దేశంలో ఇప్పుడప్పుడే కాస్త చదువుకొని చిన్న చిన్న ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తుంటే ఓర్వలేని అర్ ఎస్ ఎస్ ,మనువాద సంస్థలు, బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర సర్కార్ కుట్రలు చేస్తున్నారని అన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును దేశంలో ఉన్న దళిత వర్గాలు ఒప్పుకోవడానికి సిద్దంగా లేరన్నారు. ఇప్పటికి సుప్రీం కోర్టులో నూటమూడు పిటిషన్లు వేసామన్నారు. ఇది ఇలా ఉండగా తెలంగాణ రేవంత్ రెడ్డి సర్కార్ ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో మంత్రివర్గ వర్గీకరణ కమిటీ వేసి వెంటనే వర్గీకరణను అమలు చేస్తామని చెప్పటం రేవంత్ రెడ్డి కి సిగ్గుచేటు అన్నారు. సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్లపై ఎలాంటి నిర్ణయం తీసుకోకముందే రేవంత్ రెడ్డి కమిటీ వేయడం అంటే కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న మాల ఉపకులల ప్రజాప్రతినిధులు, నాయకులు కొంచమైనా చలనం లేదా ఆని ప్రశ్నించారు.వెంటనే వారి పదవులకు రాజీనామా చేయాలని అన్నారు. లేదంటే రెడ్డి,రావు దొరల పాలెర్లుగా పని చేయాలని ప్రకటించాలని, మీకు చీము నెత్తురు లేదని అన్నారు. ఇంక ఎన్ని రోజులు బానిసలుగా ఉంటారని, బయటకు వచ్చి రాజకీయాలకు అతీతంగా వర్గీకరణ అంతం రాజ్యాధికారం కొరకు దళిత బహుజనుల పంతంగా పని చేయాలని కోరారు.కావున ఈనెల 30న సచివాలయం ముట్టడి కార్యక్రమానికి మాల ఉపకులాలు వర్గీకరణ వ్యతిరేకించే శక్తులు లక్షలాదిగా తరలివచ్చి ముట్టడి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ అడ్వకేట్ పొరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుల రాజలింగం, మాల మాహనాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ల రమేష్, బి.ఎస్.పి ఖానాపూర్ నియోజకవర్గం ఇన్చార్జి కుక్కరికార్ల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం మార్కెట్ చైర్మన్ కేటాయింపు పై పునరాలోచన చేయాలి...

**-అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత పానుగంటి విష్ణువర్ధన్..**



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** ఆసియా ఖండంలోనే పేరు ప్రఖ్యాతలు పొందిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం నియామకం పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చెయ్యాలని అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత పానుగంటి విష్ణువర్ధన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆదివారం కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వున్నప్పుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ నేటి వరకు ఎన్నో పేరు. ప్రఖ్యాతలు ప్రాధాన్యతను సంతరించుకుని రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు తగిన మద్దతు ధర కేటాయించిన ఘనతను సొంతం చేసుకున్నదని అన్నారు.అదేవిధంగా ఇన్ని సంవత్సరాలు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం కష్టపడిన పాలకవర్గాలకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని కానీ ప్రస్తుత ప్రజాపాలనలో రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా నిత్యం రైతులు అన్నివర్గాల ప్రజలతో మమేకమైన ప్రజా నాయకుడు అంబటి మహేందర్ రెడ్డికి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రజాప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇదివరకే ప్రకటించిన జాబితాలో ఉన్న గంట సంజీవరెడ్డి అంటే కూడా ప్రజలకు ఎంతో అభిమానం గౌరవం ఉన్నాయని వారి విలువైన సలహాలు సూచనలు ప్రజాప్రభుత్వానికి ఎంతో అవసరమని పేర్కొంటూ స్థానిక శాసన సభ్యులు మురళీనాయక్ మరియు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నియామకం పై పునరాలోచన చేసి నియోజకవర్గంలో కష్టపడ్డ ప్రతీ కార్యకర్తలను గుర్తించాలని ప్రజాప్రభుత్వంలో పారదర్శకతను. జవాబుదారీతనాన్ని ప్రజలకు తెలియజేయాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# అట్టహాసంగా ఆలేరు వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం









**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం ఆదివారం రోజు ఆలేరు లోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ సహకార,చేనేత శాఖ,జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ,తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య , భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పచ్చి మట్ల మధారు గౌడ్, 13 మంది డైరెక్టర్ లచే ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకు ముందు ఆలేరు పట్టణంలో కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ పాలకవర్గం అధికారులు రైతులతో సమన్వయంతో ముందుకు సాగి రైతుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని రైతులను రాజును చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త అధికారులతో సమన్వయాన్ని పాటించి ప్రజలకు ఉన్న ఇబ్బందులను పరిష్కరించే విధంగా కార్యకర్తలు పనిచేయాలని కోరారు. నూతన పాలక వర్గానికి అభినందనలు తెలిపారు.విజయవంతంగా సేవలు అందించి రైతుల సంక్షేమానికి కృషి చెయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ,రంగారెడ్డి జిల్లాల మదర్ డైరి చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి,భువనగిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి, ఆలేరు మున్సిపల్ కౌన్సిలర్లు, యాదగిరిగుట్ట మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, ముఖ్య నాయకులు మార్కెటింగ్, అగ్రికల్చర్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇన్చార్జిగా

**-సామల రవి ప్రసాద్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
నల్గొండ జిల్లా విద్యుత్ కార్యాలయంలో నూతనంగా సామల రవి ప్రసాద్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇన్చార్జి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా, విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యుత్ బిసి సంఘం వారు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.మారం శ్రీనివాస్ మాట్లాడుతూ, సామల రవి ప్రసాద్ గతంలో యాదాద్రి జిల్లాలో ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజనీర్గా, ఎం అండ్ పి మరియు టిఆర్ఈ విభాగాల్లో సేవలు అందించారని తెలిపారు. ఆయనకు ఎస్.ఈ ఇన్చార్జి బాధ్యతలు అప్పగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సామల రవి ప్రసాద్ మాట్లాడుతూ, విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి ప్రతిసారీ సిబ్బంది అందుబాటులో ఉండాలని, ఎలక్ట్రికల్ ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వినియోగదారులు ఫోన్ చేస్తే వెంటనే స్పందించి సహాయం అందించేందుకు ప్రయత్నించాలన్నారు. ప్రతి వినియోగదారుడు నెలనెలా కరెంట్ బిల్లులు సకాలంలో చెల్లించాల్సిన అవసరాన్ని ఉద్బోధించారు. రైతులు, వినియోగదారులు ఎటువంటి సమస్య ఎదుర్కొన్నా, తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ బిసి సంఘం జిల్లా అధ్యక్షుడు గంజి వెంకన్న, కార్యదర్శి ఊటుకూరి గిరి, డివిజన్ కార్యవర్గ సభ్యులు విద్యాసాగర్, రవికుమార్, సత్యనారాయణ, ఈశ్వర్, విశ్వం, వెంకటేశ్వర్లు, సాంబశివరావు, బి వెంకటేశ్వర్లు, శంకరయ్య, హరికృష్ణ, కోటి, లింగయ్య, కృష్ణ, రాజు, మాధవాచారి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కు చల్లా ధర్మారెడ్డి పరామర్శ..





**తరంగాలు ప్రతినిధి/రాయపర్తి**
మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తండ్రి బానోత్ కేవ్లా నాయక్ శనివారం మృతిచెందారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామ శివారులోని బాలాజీ నగర్ తండాలో కొద్దిరోజులుగా ఆనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం ఇంటివద్దే తుది శ్వాస విడిచారు.విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కేవ్లా నాయక్ మృతదేహాన్ని సందర్శించి,పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు నిమ్మగడ్డ వేంకటేశ్వర రావు, దోనికెల మల్లయ్య, తదితరులు ఉన్నారు.

# కూకట్ పల్లి నల్ల చెరువులో హైడ్రా కూల్చివేతలు.

**-హైదరాబాద్ మహా నగరంలో హైడ్రా మళ్లీ దూకుడు పెంచింది.**



**తరంగాలు/హైదరాబాద్ ప్రతినిధి:**
హైదరాబాద్ మహా నగరం లో హైడ్రా మళ్లీ దూకుడు పెంచింది. కొద్దిరోజులగా కూల్చివేత లకు దూరంగా ఉన్న హైడ్రా బృందం.. ఆదివారం మళ్లీ అక్రమ నిర్మాణాల కూల్చివేతల ప్రక్రియను మొదలు పెట్టారు. దీంతో చెరువులు, నాలాలు ఆక్రమించి నిర్మాణాలు చేసినవారి గుండెల్లో దడ మొదలైంది. ఉదయాన్నే కూకట్ పల్లిలోని నల్ల చెరువు ప్రాంతానికి చేరుకున్న హైడ్రా బృందం చెరువు భూమిని ఆక్రమించి చేపట్టిన అక్రమణ నిర్మాణాలను కూల్చివేస్తున్నారు. నివాసం ఉన్న భవనాలను మినహాయించి 16 షెడ్లను హైడ్రా కూల్చివేస్తోంది. కూల్చివేతల నేపథ్యంలో భారీగా పోలీసులు అక్కడికి మోహరించారు.కూకట్ పల్లి లోని నల్లచెరువు మొత్తం విస్తీర్ణం 27 ఎకరాలు. అయితే, దీనిలో ఎఫ్టీఎల్, బఫర్ జోన్లో ఏడు ఎకరాలు ఆక్రమణకు గురైంది. బఫర్ జోన్లోని నాలుగు ఎకరాల్లో 50కిపైగా పక్కా భవనాలు, అపార్టు మెంట్లు నిర్మించారు. ఎఫ్టీఎల్ లోని మూడు ఎకరాల్లో 25 భవనాలు, 16 షెడ్లు ఉన్నాయి. ప్రస్తుతం 16షెడ్లను హైడ్రా కూల్చివేస్తోంది. అయితే, ప్రజలు నివాసం ఉండే నిర్మాణాలపై త్వరలో ప్రభుత్వం ఒక ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ నిర్ణయం వెలువడిన తరువాత చెరువు స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన అపార్ట్ మెంట్లు, ఇళ్లపై హైడ్రా కొరడా ఝుళిపించే అవకాశం ఉంది. అదేవిధంగా సంగారెడ్డి జిల్లా పరిధిలోని అక్రమ నిర్మాణాలపైనా హైడ్రా కొరడా ఝుళిపిస్తోంది. జిల్లా పరిధిలోని అమీన్ పూర్ మున్సిపాలిటీ కిష్టారెడ్డి పేట్ పరిధిలోని సర్వే నెం. 164లో అక్రమ నిర్మాణాలను హైడ్రా సిబ్బంది కూల్చివేస్తున్నారు.రెండు రోజుల క్రితం రాష్ట్ర కేబినెట్ భేటీ సమావేశంలో హైడ్రాపై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. హైడ్రాకు చట్టబద్ధతతో సర్వాధి కారాలు కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఓఆర్ఆర్ లోపల ఉన్న చెరువులు, కుంటలు, నాలాలతో పాటు వాటి ఎఫ్టీఎల్, బఫర్ జోన్ల పరిరక్షణ అధికారాన్నీ హైడ్రాకే అప్పగిస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. దీంతో హైడ్రా మరింత దుకుడు పెంచింది.

# స్వర్గీయ కామ్రేడ్ మాలోతు అలా నాయక్ కి విప్లవ జోహార్లు

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి భూక్యా బాలు నాయక్**



**తరంగాలు న్యూస్ మహబూబాబాద్**
సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి పార్టీ సినియర్ నాయకులు కా. ఆలా నాయక్ పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదంతో తన తుదిశ్వాస వరకు పేద ప్రజలకు నిరంతరం సేవ చేసిన గొప్ప వ్యక్తి వారు లేని లోటు ఎవరు పూడ్చలేనిది , చురుకైన వ్యక్తి, రైతు కుటుంబంలో పుట్టిన వారు వారి యొక్క ఆశయ సాధన కొరకై వారియొక్క కుటుంబ సభ్యులు ముందుకు సాగాలని మరియు సీపీఐ ఎంఎల్ పార్టీ బలోపేతం కొరకు ఎనలేని కృషీ చేసి రాజీలేని పోరాటం చేసిన ఘనుడు వారి కుటుంబానికి పార్టీ అండ దండలు అండదండలు వుండాలని, భూక్యా బాలు నాయక్ బాలు తండాలో నిర్వహించిన వారి యొక్క సంతాప సభ కార్యక్రమంలో ప్రసంగించి వారి యొక్క కుటుంబ సభ్యులకు తన ప్రగాఢమైన సానుభూతి, సంతాపం తెలిపారు.

# మహనీయ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాంపై దాడి

**-సభ్య సమాజం తలదించుకునే ఘటన నల్ల చంద్ర స్వామి మాదిగ**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం భీమనపల్లి గ్రామంలో సామాజిక న్యాయ శిల్పం అయినా మహనీయ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహంపై దుండగులు చేసిన దాడిని ఎంఎస్పీ - ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల పక్షానా తీవ్రంగా ఖండిస్తున్నాము.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాంపై దాడి - సభ్య సమాజం తలదించుకునే ఘటన. దాడి చేసి దుండగులను తక్షణమే అరెస్ట్ చేసి కఠిన చట్టాలు నమోదు చేసి తీవ్రంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాము. మహనీయ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రపంచం మేధావిగా సమాజంలో అన్నీ వర్గాల శ్రేయస్సు కోరి భారత రాజ్యాంగాన్ని అందించాడని అటువంటి మహనీయుని జీవిత చరిత్ర తెలుకోకుండా ఆయన సమాజం కోసం చేసిన త్యాగాలు, పోరాటాలు తెలియకుండా మహనీయునిపై అపోహలతో, కుట్రతో విగ్రహంపై దాడులకు పాల్పడటం అవివేకం .మహనీయ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాటలో నడువడం మనవాళి ప్రగతికి బాటలు వేస్తుంది మానవ సమాజం వికసిస్తుంది.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఐడియాలాజీ అర్ధం చేసుకొని సమ సమాజ స్థాపనకు ముందుకు ప్రతి ఒక్కరు సాగాలి.భీమనపల్లిలో దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలనీ ఇటువంటి దుశ్చర్యలకు ఎవరు పాల్పడుకుండా మహనీయుల విగ్రహాల వద్ద నాణ్యమైన సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలనీ ఇటువంటి సమాజ విద్రోహ సంఘటనలకు కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలి .ఆలస్యం చేస్తే జిల్లా వ్యాప్తంగా సమాజం లోని అన్నీ వర్గాల పెద్దలను దళిత సంఘాలను ఏకం చేసి రోడ్ల మీదకు వచ్చి దళితుల నిరసన సెగ చూపిస్తామని తెలియ జేస్తూ సమాజంలో ఇటువంటి విద్రోహ చర్యలు పాల్పడే వారు దుస్సాహసాలు మానుకోవాలని లేకుంటే తీవ్ర ప్రతిఘటన ఉంటుందని హెచ్చరిస్తున్నామని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థుల విద్య,ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి









-విద్యార్థులకు ప్రతీ సోమవారం వైద్య పరీక్షలు చేయంచాలి..
-హాస్టల్ లోపల పరిసరాల పరిశు భ్రతను పాటించాలి...
-కంప్లైంట్ బాక్స్ లలోని ఫిర్యాదుల పరిశీలన...
-తరగతి గదులు ,వంటశాల, స్టోర్ రూంలు తనిఖీ...
-విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్...
-వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**తరంగాలు ప్రతినిధి /వరంగల్ :** విద్యార్థుల విద్య,ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం తో పాటు విద్యార్థులకు ప్రతీ సోమవారం వైద్య పరీక్షలు చేయంచాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సంబంధిత హాస్టల్ వార్డెన్లు ఆదేశించారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహం, మహాత్మా జ్యోతిరావు పూలే వసతి గృహాన్ని, గిర్నిబావి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వసతి గృహాల్లో ఏర్పాటుచేసిన కంప్లైంట్ బాక్స్ లలోని ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఫిర్యాదులను పరిష్కరించేందుకు వార్డెన్లు ప్రిన్సిపల్స్ లకు తగు సూచనలు చేశారు.విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు.హాజరుతో పాటు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు.తరగతి గదులను, వంటశాలను, స్టోర్ రూంను తనిఖీ చేశారు.టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతాలను, స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు. తాజా సరుకులను అందించాలని, హాస్టల్ లోపల, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు.విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులతో మాట్లాడారు.ప్రతి సోమవారం నర్సంపేట వైద్య ఆసుపత్రి డాక్టర్స్ తో వైద్య పరీక్షలు చేయంచాలని సంబంధిత హాస్టల్ వార్డెన్లు ఆదేశించారు.కలెక్టర్ వెంట సంబంధిత హాస్టల్ వార్డెన్లు, ప్రిన్సిపాల్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు చదువులతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపేలా చూడాలి





**పినపాక/తరంగాలు** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదివారం పాల్వంచ పట్టణం శ్రీనివాస కాలనీలోని మినీ క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న క్రీడాపోటీలను తిలకించి విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉత్తమంగా ప్రతిభ కనబరచాలన్నారు. ఆ దిశగా విద్యార్థులను వారి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. నేటితరం విద్యార్థులు సెల్ఫోన్లు, యూట్యూబ్లో నిమగ్నమై వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, అలా కాకుండా ఆసక్తితో చదువుతూనే, అటు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొంటే వారిలో మానసిక వికాసంతో పాటు దేహదారుఢ్యం వికసిస్తుందని తెలిపారు. క్రీడల ద్వారా భవిష్యత్తు యువతరం ఆరోగ్యవంతంగా, ఉత్సాహంగా తమ లక్ష్యంలో రాణించవచ్చని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ పరంధామ రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, డాక్టర్ యుగంధర్ రెడ్డి, అన్నం వెంకటేశ్వర్లు, విజయబాబు, తదితరులు పాల్గొన్నారు..

## తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించాల్సిందే..

**-టీపీసీసీ గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్..**



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** తిరుపతి లడ్డులో కల్తీ అనే వార్త హిందువులందరినీ ఎంతో ఆవేదనకు గురి చేస్తోందని టీపీసీసీ గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ అన్నారు. తాను స్వయానా శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుడనని ,లడ్డు కల్తీ అంశంపై విచారణ జరిపి పూర్తి వివరాలు భక్తులకు తెలియ చేయాలన్నారు. లడ్డు కల్తీ చేసిన వారిపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు హిందువుల మనోభావాలు దెబ్బ తినకుండా ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## బడంపేట దళితులకు సత్వరమే న్యాయం చేయాలి

**-రాజేష్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మెదక్ జిల్లా బడంపేటలో దళితులపై జరిగిన సంఘటన ఏదైతే ఉన్నదో దానిని తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి తీవ్రంగా ఖండిస్తుంది అని, బడం పేటకు చెందిన నరసింహ కొడుకు రాకేష్ అగ్రకులానికి చెందిన అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని ఉద్దేశంతో అతని తండ్రిని నర్సింహను దారి కాసి కొట్టడం జరిగింది తలకి బలమైన గాయం కావడంతో నరసింహం మృతి చెందాడు అగ్రకులానికి కొమ్ముకాస్తున్న కొంతమంది అధికారులు నిందితులను కష్టడికి తీసుకోలే ,అధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపించి శిక్షించాల్సిందిగా మాదిగ సంఘాల మహాకూటమి దామరచర్ల మండల అధ్యక్షుడు కొమ్ము రాజేష్ డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వి .నాగభూషణ్ ,మండల మీడియా కన్వీనర్ ఆలంపల్లి నవీను, బలుగూరి ప్రవీణ్, పోలేపల్లి హుస్సేన్, కాలువబద్రి ,ఎర్కచెర్ల మహేష్, సైదులు, వాడపల్లి నగేష్ తదితరులు పాల్గొన్నారు

## కేవ్లా నాయక్ పాడే మోసిన హరీష్ నాయక్



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** మహబూబాబాద్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తండ్రి కేవ్లా నాయక్ పరమపదించగా వారి స్వగ్రామమైన రాయపర్తి మండలం ఉకల్ గ్రామంలో అంతిమయాత్ర జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ కేసముద్రం మండల మాజీ అధ్యక్షులు హరీష్ నాయక్ కేవ్లా నాయక్ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అంతిమ యాత్రలో పాల్గొని కేవ్లా నాయక్ పాడే మోసారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నజీర్ అహ్మద్, స్టేషన్ మాజీ ఉప సర్పంచ్ బద్రు నాయక్, భానోత్ సుమన్ రాథోడ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలే.. ఇంటి చెరువులు





**పినపాక/తరంగాలు** భూమి పై ఉన్న ప్రాణ కోటికి నీరే జీవనాధారం. అలాంటి నీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉంది . పినపాక మండలం లోని భూపాలపట్నం గ్రామపంచాయతీ కేంద్రం లో ఆదివారం ఇంకుడు గుంతలు నిర్మాణం చేపట్టారు.. ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో నిత్యం ధైర్యం లేని కార్యక్రమాలు అవసరాలకు ఉపయోగించే నీటి కన్నా వృధాగా పోయే నీరే ఎక్కువ. ఈ క్రమంలో వృథా నీటిని ఒక చోటికి చేర్చితే భవిష్యత్ తరాలకు నీటి సమస్య తలెత్తకుండా ఉంటుందని ఆయన అన్నారు.. భవిష్యత్తులో రానున్న నీటి సమస్యను ఎదుర్కొనేందుకు ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాల్సి ఉంటుంది అని ఎంపీ ఓ వెంకటేశ్వరరావు తెలిపారు. ఇంకుడు గుంతలు నిర్మించుకున్న కుటుంబాలకు ప్రభుత్వ ప్రోత్సాహంతో గ్రామాల్లో ఇంకుడు గుంతలు నిర్మాణం ఉత్సాహంగా ప్రజలందరు నిర్మిస్తున్నారు అని ఎంపీఓ వెంకటేశ్వరరావు అన్నారు..

## వీరలక్ష్మి చిత్రపటానికి బక్కి అశోక్ నివాళి...



**తరంగాలు /నర్సంపేట ఆర్సీ :** నెక్కొండ మండలంలో అలంకానిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ఎంపీటీసీ మాదాస్ రా0మూర్తి తల్లి మాదాసు వీరలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.ఆదివారం వారి దశ దిశ కర్మ కార్యక్రమానికి నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ హాజరై మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధ్యత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థించారు.వీరి తో పాటు నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు రాంపెల్లి శ్రవణ్ కుమార్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రకాశం,మాజీ ఉపసర్పంచ్ ఆకుల ఉప్పలయ్య,సీనియర్ నాయకులు కోలా నరేష్,మాదాసు సారంగం,యూత్ అధ్యక్షులు కొమ్ము దయాకర్,ఎడ్ల సందీప్.మంగిశెట్టి మధుసూదన్,తదితరులు ఉన్నారు.

## జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన పూజ శ్రీ



**తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్:** మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల కూనూరు నందు తొమ్మిదవ తరగతి చదువుతున్న చెన్నబోయిన పూజ శ్రీ ఈనెల 25 నుండి 29 వరకు హర్యానా(ఢిల్లీ)లో నిర్వహిస్తున్న జాతీయస్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్ తెలిపారు.సెప్టెంబర్ 14వ తారీఖున హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో క్రీడా ప్రతిభను ప్రదర్శించిన పూజ శ్రీని జాతీయస్థాయికి ఎంపిక చేసినట్లు వరంగల్ ఉమ్మడి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి వీరన్న, ఉపాధ్యక్షులు గాదెపాక అయోధ్య, కోశాధికారి కాటం రాజిరెడ్డి తెలిపారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జఫర్గడ్ మండల నోడల్ అధికారి ఎండీ పర్వాజ్,ఉపాధ్యాయ బృందం, ఫిజికల్ డైరెక్టర్ సాయికుమార్ ను విద్యార్థిని పూజశ్రీని అభినందించారు. ఎంపికకు సహకరించిన అసోసియేషన్ బాధ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## వెంకటమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన...

**-వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి..**



**తరంగాలు/ నర్సంపేట ఆర్సి :** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పెరమండ్ల ప్రభాకర్ రెడ్డి తల్లి పెరమండ్ల వెంకటమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి హాజరై నివాళు లర్పించారు.వీరి తో పాటు స్థానిక మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# రాజ్యాంగాన్ని తొలగించే ప్రయత్నమే జమిలి ఎన్నికలు.

-నల్లధనాన్ని బయటకు తీసి పేదల ఖాతాలో వేయాలి.
-వర్ధన్నపేట మున్సిపాలిటీలో అక్రమంగా ఉద్యోగం పొందిన వారిని వెంటనే తొలగించాలి.
-దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమార స్వామి..



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట :** జమిలీ ఎన్నికలలో భాగంగా ఒక దేశం ఒకే ఎన్నికలు అమెరికా లాగా అధ్యక్షున్ని ఎన్నుకుని తద్వారా రాజ్యాంగాన్ని తొలగించవచ్చు అనే ప్రయత్నంలో బిజెపి ప్రభుత్వం ఉందని దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం (డిఎన్ఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమార స్వామి అన్నారు. ఆదివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో కంజర్ల సమ్మయ్య అధ్యక్షతన డిఎన్ఎస్ఎస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి మాట్లాడుతూ, చిన్న దేశమైనా అమెరికాలో జమిలీ ఎన్నికలు సాధ్యమైనాయి అని, మరి భారత దేశంలో 100 కోట్లకు పైగా జనాభా ఉన్న జెమిలీ ఎన్నికలు ఎలా సాధ్యమవుతాయని అన్నారు. జమిలీ ఎన్నికల కోసం రామ్నాథ్ కోవింద్ నేతృత్వంలో ఎలా సర్వేలు చేపట్టారు. ఏ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేశారు. దేశంలో 47 పార్టీలకు 32పార్టీలు ఎలా మద్దతు తెలిపాయని అన్నారు. స్విస్ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని బయటకు తీసి జన్ధన్ ఖాతాలో వేయాలని డిమాండ్ చేశారు. నల్లధనాన్ని బయటకు తీస్తే కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు వ్యతిరేకమని, నల్లధనాన్ని బయటకు తీయకుంటే కార్పొరేట్ సంస్థలకు అనుకూలమే అని అన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ వద్దని ప్రజలు భావించిన బలవంతంగా ఇండ్లను కూలగొట్టి ఇళ్ల స్థలాలను బలవంతంగా లాక్కొని షెడ్డులు నిర్మించారు. వారికి నష్టపరిహారం చెల్లించకుండా, పరిశ్రమలు ఫ్యాక్టరీలు ఉపాధి అవకాశాలు లేకున్నా పెంచిన పన్నులను ఇంటి నిర్మాణాల పటిష్టతను డబ్బులు కట్టి తీసుకుంటున్నారు. ఇంత ఇబ్బందుల్లో ఉన్న ప్రజల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను అక్రమంగా దోచుకున్న, వారిపై కలెక్టర్ విజిట్ చేసి అధికారులపై విచారణ చేపట్టి సస్పెండ్ చేయాలని కోరారు. మున్సిపాలిటీలో అర్హులు ఉన్నప్పటికీ అధికారులు లంచాలు తీసుకుని, ఉద్యోగాలు ఇచ్చారని,వాటిపై సైతం విచారణ చేపట్టి అనర్హులను విధుల నుంచి తొలగించాలని కోరారు. ఇందులో ప్రస్తుత ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు కి ఎటువంటి సంబంధం లేదని, శుక్రవారం డిఎన్ఎస్-ఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గబ్బెట బాబు, శిరీష, మునిగాల అరుణ్,చిన్న పెళ్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

## కవి రెబ్బ మల్లికార్జున్ కు ఘన సన్మానం



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ కవి,రచయిత రెబ్బ మల్లికార్జున్ కు ఆలేరు కేంద్రానికి చెందిన సామాజిక సమరసత వేదిక నల్గొండ విభాగ్ సంస్థ ఆధ్వర్యన ఏర్పాటు చేసిన కవి సమ్మేళనంలో పాల్గొని కవిత వినిపించారు. పలువురి కవుల ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి రంగయ్య,అభినవ శ్రీనివాస్,బండి రాజుల శంకర్,ధనంజయ నాయక్,మౌనశ్రీ మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని సన్మానించిన మేరు సంఘం



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలానికి నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్సై యుగంధర్ గౌడ్ ను ఆదివారం మేరు సంఘం మండల అధ్యక్షుడు ఆదిమూలం సోమేశ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోశాధికారి వెంపటి మత్స్యగిరి మండల మాజీ అధ్యక్షులు ఆదిమూలం గోపి ఉపాధ్యక్షులు కీర్తి సత్యనారాయణ జిల్లా కార్యదర్శి వెంపటి రాజు ఆదిమూలం రమేష్ కీర్తి శ్రీమన్ కీర్తి వెంకటేశం కీర్తి సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటేతో ఆత్మస్థైర్యం పెంపొందుతుంది






-పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సి రాజేందర్ రెడ్డి...



**తరంగాలు/తొర్రురు :** కరాటేతో ఆత్మస్థైర్యం పెంపొందుతుందని పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సి రాజేందర్ రెడ్డి అన్నారు. తొర్రురు పట్టణంలోని ఛాంబరాఫ్ కామర్స్ హాల్లో సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలను పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా నిర్వాహకులతో కలిసి ఝాన్సి రాజేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కరాటే పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతిఒక్కరూ ఆత్మైస్థైర్యంతో తమను తాము కాపాడుకోవడానికి కరాటే ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగు సురేందర్, జిల్లా సీనియర్ నాయకులు కేతినేని నిరంజన్ రెడ్డి, విజయపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సోమా రాజశేఖర్, నరేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు బుసాని రాము, శంకర్, శ్రవణ్, చిత్తలూరి శ్రీనివాస్, మేకల కుమార్, కిషన్ యాదవ్, పట్టణ పార్టీ ముఖ్యనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమేధ్యేయంగా

# ప్రతినిత్యం అందుబాటులో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ తరంగాలు** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు అందజేశారు. దీనిపై అనుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో నెలకొని ఉన్న సమస్యలు త్వరితగతిన పూర్తిచేసి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు.



## విద్యార్థులు చదువులతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలి.

-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ .





**తరంగాలు/భద్రాద్రి:** విద్యార్థులు చదువులతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. పాల్వంచ పట్టణం శ్రీనివాస కాలనీలోని మినీ క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న క్రీడాపోటీలను కలెక్టర్ తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉత్తమంగా ప్రతిభ కనబరచాలన్నారు. ఆ దిశగా విద్యార్థులను వారి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. నేటితరం విద్యార్థులు సెల్ఫోన్లు, యూట్యూబ్లో నిమగ్నమై వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, అలా కాకుండా ఆసక్తితో చదువుతూనే, అటు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొంటే వారిలో మానసిక వికాసంతో పాటు దేహదారుఢ్యం వికసిస్తుందని తెలిపారు. క్రీడల ద్వారా భవిష్యత్తు యువతరం ఆరోగ్యవంతంగా, ఉత్సాహంగా తమ లక్ష్యంలో రాణించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ పరంధామ రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, డాక్టర్ యుగంధర్ రెడ్డి, అన్నం వెంకటేశ్వర్లు, విజయబాబు, తదితరులు పాల్గొన్నారు..

## మాల ,మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం.

-ఎమ్మెల్యేలు,గడ్డం వివేక్, కేఆర్ ,నాగారాజు,






**హైదరాబాద్/సిటీ** హైదరాబాద్ అబిడ్స్ పర్వాన్ హాల్లో లో ఈ రోజు మాల ఉద్యోగుల రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశానికి , ఎమ్మెల్యే లు , గడ్డం వివేక్ , కేఆర్ నాగరాజు లుహాజరై మాలలు పై జరుగుతున్న దాడులు , మాల ఉద్యోగులను ఇబ్బందులు పెట్టడం జరుగుతుంది ఇంకా ఎస్సీ వర్గీకరణ వలన జరిగే పరిణామాల పట్ల ప్రతి ఒక్క మాల ఆలోచన చేసి ఉద్యోగులు ఏకమై మాల సంఘాలను బలోపేతం చేసి జిల్లావారిగా సభలు సమావేశాలు పెట్టి మాల కులాన్ని బలోపేతం చేసే దిశగా ప్రతిఒక్కరు పనిచేయాలని ఎమ్మెల్యే లు తెలిపినారు. ఈ సమావేశం లో ఎమ్మెల్యే లు , గడ్డం వివేక్, కేఆర్ నాగరాజు , మాల ఉద్యోగులు . పిల్లి బలరాజ్, డి.సర్వయ్య, బాలకిషన్, రాజశేఖర్, కనకయ్య,లక్ష్మణ్ రావు,జిల్లాల వారీగా ఉద్యోగుల పాల్గొన్నారు

## పరిమళించిన మానవత్వం..

-స్నేహితునికి కుటుంబానికి చేయూత
-రూ. 20,000లు ఆర్థిక సహాయం అందజేసిన తోటి స్నేహితులు



**తరంగాలు /నర్సింహులపేట:** 10వ తరగతి 2002-2003బ్యాచ్ కు చెందిన స్నేహితులు తమతో కలిసి చదువుకున్న తోటి స్నేహితుని కుటుంబానికి రూ. 20వేల ఆర్థిక సహాయం అందచేసి మానవత్వం చాటుకున్నారు. మండలంలోని జయపురం గ్రామానికి చెందిన దారం ఉప్పలయ్య ఇటీవలి కాలంలో గుండె పోటుతో మృతి చెందగా విషయం తెలుసుకున్న బాల్య స్నేహితులు వారింటికి వెళ్లి స్నేహితుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాల్య స్నేహితులు బండి రమేష్,బీనపల్లి రమేష్,కోడి సంపత్, దర్శారపు బాబు,భూక్య రవి,జి.రవి,బోర్ రాజు,లింగన్న, డప్పుకాటి అశోక్,గాజుల సతీష్,ముక్కెర కొమురయ్య,పొడుపు గంటి రామాచారి,బొల్లోజు శేషు కుమార్ ఉన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI : TELTEL / 2022 / 83463

## అడ్డగూడుర్ మండలంలో ఎస్సై ఏఎస్సై లేకుండా కానిస్టేబుళ్లు వాహనాల తనిఖీ



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలం చౌళ్ళరామారం వద్ద ఎస్సై, ఏఎస్సైలు లేకుండా వాహనాల తనిఖీలు చేస్తున్న కానిస్టేబుల్స్. ఇలా తనిఖీలు చేయవచ్చా అంటున్న వాహనదారులు.

## నన్నపునేని నరేందర్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.



**తరంగాలు ప్రతినిధి/వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నయ్య నన్నపునేని రవీందర్ శనివారం మృతి చెందాడు.ఆదివారం నరేందర్ నివాసానికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వచ్చి నరేందర్ ను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు,దోనికెలా మల్లయ్య ,జున్న రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 6వ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలి

**-వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజీరు..**



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-** ఉద్యమకారుల ఫోరం ఆరవ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజీరు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న ఆవిర్భావ దినోత్సవం సంద ర్భంగా తెలంగాణ ఉద్య మకారులకు ఘన సన్మాన కార్యక్రమం ఉన్నందున కార్యక్రమానికి రాష్ట్ర అధ్య క్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి అధ్యక్షతన జరుగు కార్యక్ర మానికి ఎమ్మెల్సీ కోదండ రాం ,మంత్రులు శ్రీధర్ బాబు ,పొన్నం ప్రభాకర్ తదిత రులు హాజరుకానున్నారు.కావున ఉద్య మకారులు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపినిచ్చారు.ఈ కార్యక్ర మంలో వరంగల్ జిల్లా ఉపాధ్య క్షుడు మల్లాడి వీరారెడ్డి,వరంగల్ జిల్లా మీడియా ఇంచార్జి నర్మెట యాదగిరి ,చెన్నా రావుపేట మండల అధ్యక్షుడు ఉప్పు నూతల లింగమూర్తి, నెక్కొండ మండల అధ్యక్షుడు కొత్త సంపత్ రెడ్డి, ఖానాపూర్ మండల అధ్యక్షుడు రజినీ కాంత్,నల్లబెల్లి మండల అధ్యక్షులు సాంబరావు, నర్సంపేట మండల అధ్యక్షులు మురళి,పట్టణ అధ్యక్షులు బండి కొమురయ్య,దుగ్గొండి మండల అధ్యక్షులు సదా నందం పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యస్వామి 18వ శబరిమల మహా పాదయాత్ర

**-కార్యక్రమంలోపాల్గొన్న ఎంపి ఈటెల రాజేందర్**



**కుత్బుల్లాపూర్ తరంగాలు** శ్రీ నిఖిల సాయి మైత్రేయ మధుసూదన సరస్వతి పీఠం నిర్వాహకుడు సుబ్రహ్మణ్యస్వామి 18వ శబరిమల మహా పాదయాత్ర సందర్భంగా 22వ తేదీ ఆదివారం సూరారం కాలనీ, దయానంద్ నగర్, జై సంతోషి నగర్ శివాలయం వద్ద అయ్యప్ప పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప పడిపూజ, అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సుబ్రహ్మణ్యస్వామి మాట్లాడుతూ తాను ఇప్పటికి ఇరువై ఏడు సార్లు శబరిమల కు మాలధారణ వేసి స్వామిని దర్శించుకోవడం జరిగిందని, ఇందులో భాగంగా పదిహేడు సార్లు పాదయాత్ర చేసినట్టు తెలిపారు. ఈ సారి పద్దెనిమిదవ సారి మహా పాదయాత్ర చేస్తున్నట్టు, మొత్తం ముప్పై రెండు రోజులపాటు జరిగే ఈ పాదయాత్రలో అక్టోబర్ ఇరువై ఐదవ తేదీన శబరిమల చేసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్, ముఖ్య సలహాదారులు సర్వేపల్లి రమేష్ కుమార్, కార్యవర్గ సభ్యులు గడ్డం రాంబాబు, హరి రాఘవేంద్ర, శ్రీధరాచార్యులు, బిజెపి నాయకులు వాసు, శంకర్, సుబ్రహ్మణ్యస్వామి కుటుంబ సభ్యులతో పాటు అయ్యప్ప భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# నీళ్లలో ఈత కొట్టే సాధన ప్రతి మనిషికి అవసరం

**-కోలా రవీందర్ ముదిరాజ్**




**కుత్బుల్లాపూర్ తరంగాలు** ఈత ఒక సాధనంగా పాఠ్యాంశంలో చేర్చాలని, చెరువులు, బావుల్లో, నీటిలో మరణాలను నియంత్రించాలని పర్యావరణ ప్రేమికుడు, సామాజిక కార్యకర్త కోలా రవిందర్ ముదిరాజ్ మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్కి వినతిపత్రం అందజేశారు. కుత్బుల్లాపూర్ పర్యటనలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు ఈటెలను రవిందర్ ముదిరాజ్ కలిశారు. ఈతపై అవగాహన లేమితో ప్రతియేటా విద్యార్థులు, యువకులు, పెద్దలు, వయసు తారతమ్యం లేకుండా మృత్యువాత పడుతున్నారని, ముఖ్యంగా ఈతరం పిల్లలకు ఈతపై అవగాహన ఎంతో అవసరమని రవిందర్ ముదిరాజ్ అన్నారు.ఈత అనేది ఒక సాధనగా గుర్తించి విద్యార్థి దశనుండి నేర్పించాలని, అందుకు ప్రత్యేకంగా ఆరు సబ్జెక్టుల్లో, ఈతను కూడా పాఠ్యాంశంగా చేర్చాలని అన్నారు.. ఈత తెలియక పోవడంతో ప్రతియేటా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, 1000నుండి, 1500, మంది యువకులు, విద్యార్థులు నీట మునిగి మృతి చెందుతున్నారని ఎంపి ఈటెల రాజేందర్కి విన్నవించారు.దేశవ్యాప్తంగా 50 నుండి 60 వేల మంది, నీట మునిగి చనిపోతున్నారని వ్యక్తం చేశారు.కావున ఈత వచ్చిన వారికి 3వ తరగతి నుండి 10 తరగతి వరకు సోషల్ సైన్‌లో అదనంగా 2 మార్కులు ఇవాలని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలతో ఈతను ప్రస్తావనను ముందుకు తీసుకురావాలని కోరారు.గత 15సంవత్సరాలనుండి వైస్సార్ మొదలుకొని కెసిఆర్ వరకు వినతి పత్రాలు,ఇచ్చినట్లు తెలిపారు.ఇప్పుడు ఎంపిగా ఈ సమస్యకు పరిష్కారం చూపాలని సామాజిక వేత్త పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ వినతిపత్రం అందజేశారు

# తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-** భారతదేశం లౌకిక దేశం . అనగా మతతనే ఏం లేని దేశం అని అర్థం .అనీ మతాలను సర్వసమానంగా చూస్తారు. ప్రజలు అన్ని పండుగలను జరుపుకుంటారు . భారతదేశం హిందూ దేశం. హిందూ దేవాలయాలు ఎక్కువగా ఉంటాయి . చిత్తూరు జిల్లాలోని తిరుపతిలో ఉన్న. వెంకటేశ్వర స్వామి దేవాలయం ఏడుకొండల వెంకన్న గా దేశంలో ఉన్న పుణ్యక్షేత్రాలలో అన్నింటి కన్నా పెద్దది . ఇక్కడికి తమిళనాడు. ఆంధ్రప్రదేశ్. తెలంగాణ . చత్తీస్ ఘడ్ . కర్ణాటక . తో పాటుగా అనేక రాష్ట్రాల నుండి భక్తులు నిత్యం వేలాదిమంది ఇక్కడికి వస్తుంటారు . కానుకలు కూడా కోట్ల రూపాయల లో ఈ దేవాలయానికి అధిక ఆదాయం రూపంలో వస్తుంది . కానీ ఈ మధ్య తిరుపతి లడ్డు తయారీలో పశువుల కలేబరాల నుండి తీసిన ఆయిల్ మరియు చేపల నుండి తీసిన ఆయిల్ ను ఉపయోగిస్తున్నారు అని పెద్ద చర్చ జరుగుతుంది . గతంలో పాలతో మరియు నాణ్యమైన నెయ్యి తో లడ్డూలు తయారు చేసేవారు . టెండర్ దారుల అత్యాశ. క్వాలిటీ కంట్రోల్ పర్యవేక్షణ లోపం తో దీనివలన తిరుపతి లడ్డు తీయదనం రుచి తగ్గుతుంది . నాణ్యత తగ్గుతుంది . పరిమాణం తగ్గుతుంది . తిరుపతికి వెళ్లిన భక్తులు అక్కడనుండి కొన్ని లడ్డులు తీసుకువచ్చి ఇరుగుపొరుగు వారికి . బంధువులకు. స్నేహితులకు . దైవ ప్రసాదంగా భక్తిశ్రద్ధలతో పంచుతారు.2 ఆగస్టు 1715 నుండి ప్రసాదం రూపంలో చేతులలో భక్తులకు పంచేవారు . 1803 వ సంవత్సరంలో మద్రాస్ ప్రభుత్వం ఇక్కడ లడ్డూలు తయారు చేయడం ప్రారంభించింది. 1940 వ సంవత్సరం నుండి తిరుమల దేవస్థానం సొంతంగా తయారు చేస్తుంది . ఇంతకాలం తయారు చేసిన లడ్డు పేటెంట్ హక్కు కలిగి ఇలాంటి లడ్డును మరి ఏ ఇతర హిందూ దేవాలయాలలో తయారు చేయలేదు . కానీ ప్రస్తుతం కాంట్రాక్టర్లు లడ్డు తయారీలో వాడే పదార్థాలను కల్తీతో నాణ్యత లేకుండా తయారు చేయడం జరుగుతుంది అని కొందరు కొన్ని స్వచ్ఛంద సంస్థల ద్వారా సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించడం జరిగింది . మోసం చేయడం అనేది పుణ్యక్షేత్రాలకు కూడా చేరింది. భక్తి శ్రద్ధలతో ఉండవలసిన ప్రాంతం లో మోసం చేయడం ప్రారంభమైంది . ఈ విధానం హిందూ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తుంది . తిరుపతిలో కొన్ని స్వచ్ఛంద కార్యక్రమాలు కూడా తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా విద్యా వైద్య రంగాలలో సేవ చేయడం జరుగుతుంది. ఈ సేవలు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. తిరుమల తిరుపతి దేవస్థానము ఏడుకొండల స్వామి దేవాలయం గా పేరు ప్రతిష్టలు పొందినది . రైళ్లు . బస్సులు . ఇతర ప్రైవేటు వాహనాల ద్వారా వేలాది లక్షలాదిమంది భక్తులు ఇక్కడికి వస్తుంటారు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తిరుపతి లడ్డు విషయంలో చొరవ తీసుకొని నాణ్యమైన లడ్డు తయారు చేసి భక్తులకు అందించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఇట్లు.డాక్టర్ ఈదునూ వెంకటేశ్వర్లు . 9966336457

# మార్పు దిశగా మత్స్యకారులు ఎదగాలి..





**-మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా ముదిరాజ్, షాద్‌నగర్ నియోజకవర్గం కన్వీనర్ మంగ వెంకటేష్**

**-మత్స్యకారుల రాష్ట్ర సదస్సు గోడ పత్రిక ఆవిష్కరణ**

**-సెప్టెంబర్ 25న మత్స్యకారుల రాష్ట్ర సదస్సు : జయప్రదం చేయాలని పిలుపు**

**షాద్ నగర్ తరంగాలు** మంచి మార్పు దిశగా మత్స్య కార్మికులు ఎదగాలని, అందుకోసం తమ హక్కుల కోసం, తమ ఉనికి సమస్యలు సాధన కోసం ప్రతినిత్యం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా ముదిరాజ్, షాద్‌నగర్ నియోజకవర్గం కన్వీనర్ మంగ వెంకటేష్ ముదిరాజ్ తదితరులు పేర్కొన్నారు. చెరువులు, కుంటలు, కబ్జాలు, కాలుష్యం నుండి కాపాడాలి, మత్స్య వృత్తి రక్షణ, ఉపాది, జీవిత భద్రత కల్పించాలని, సెప్టెంబర్ 25న మత్స్యకారుల రాష్ట్ర సదస్సు ఇబ్రహీంపట్నం టౌన్ లోని ఎన్ ఆర్ గార్డెన్ లో జరుగుతున్న సందర్భంగా గోడ పత్రికను ఆదివారం షాద్‌నగర్ నియోజకవర్గం ముదిరాజ్ సంఘం అధ్వర్యంలో మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా ముదిరాజ్, సంఘం షాద్‌నగర్ నియోజకవర్గం కన్వీనర్ మంగ వెంకటేష్ ముదిరాజ్ సంఘం నాయకులు అంచ రాములు ముదిరాజ్, పైలయ ముదిరాజ్ సంఘం కో కన్వీనర్ భూపాల్, ముదిరాజ్ షాద్‌నగర్ తాలూకా ముదిరాజ్ యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్ మరియు మండలం ముదిరాజ్ అధ్యక్షులు కుడుముల బాల్ రాజు, మత్స్య సోసైటి అధ్యక్షులు తోట్ల రాఘవేందర్, మత్స్యకార నాయకులతో కలిసి ఆవిష్కరణ చేసారు. అనంతరం మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా మాట్లాడుతూ.. మత్స్యకారుల రాష్ట్ర సదస్సుకు ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్లారెడ్డి రంగారెడ్డి వాకిటి శ్రీహరి ముదిరాజ్, మక్తల్, శాసనసభ్యులు, ముఠా గోపాల్, ముషిరాబాద్ శాసనసభ్యులు, మత్స్య శాఖ రాష్ట్ర ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ముదిరాజ్, సొసైటీ కో ఆపరేటివ్ కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మత్స్య కార సంఘాల జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నేటికీ మత్స్య వృత్తిపై ఆధారపడి సుమారు పది లక్షల మత్స్యకార కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. రాష్ట్రంలో సుమారు 5500 ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల్లో 4 లక్షల 90 వేల మంది మత్స్య సహకార సంఘాల సభ్యులుగా ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకుని 10 సంవత్సరాలు పూర్తి అయిన మత్స్యకారుల జీవితాల్లో ఎలాంటి మార్పులు రాలేదని, తెలంగాణలో భూముల రేట్లు విపరీతంగా పెరిగిపోవడం వలన రాష్ట్రవ్యాప్తంగా భూ దందాలు రియల్ ఎస్టేట్ మాఫియా పెద్ద ఎత్తున చెరువులు కుంటలు జల వనరులు నదీ పరివాహక ప్రాంతాల భూములను కబ్జాలు చేస్తున్నారన్నారు. సంఘం గత 20 సంవత్సరాల నుండి చెరువులు కుంటల కబ్జాలపై అనేక పోరాటాలు చేసిందని, దీంతో రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా సంస్థ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. దానిని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింపచేయాలని, మరోవైపు పారిశ్రామిక అభివృద్ధి పేరుతో పట్టణాల నుండి వస్తున్న రసాయనిక డ్రైనేజీ నీరు మొత్తం చెరువులు కుంటల్లో కలువడం వల్ల మత్స్య సంపద మొత్తం అంతరించిపోతుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జలవనరులు చెరువులు, కుంటలు నదీ పరివాహక ప్రాంతాల భూములను సాటిలైట్ ద్వారా సర్వే చేయించి ఎఫ్ టి ఎల్ హద్దురాళ్లు నాటి ఫెన్సింగ్ వేయాలన్నారు. జలవనరులను కబ్జాలు, కాలుష్యం నుండి మత్స్య వృత్తి రక్షణ, ఉపాది, జీవిత భద్రత కల్పించాలని, ప్రతీ మత్స్య సోసైటికి 10 లక్షల రూ ఆర్థిక సహాయం చేయాలని, మత్స్య సోసైటికి 20 లక్షల రూ, కమ్యూనిటీ హాలో నిర్మించాలని తదితర సమస్యలపై సెప్టెంబర్ 25న పోరాటాల పురిటిగడ్డ ఇబ్రహీంపట్నంలో ఎన్ ఆర్ గార్డెన్ లో జరిగే మత్స్యకారుల రాష్ట్ర సదస్సుకు రాష్ట్ర వ్యాప్తంగా మత్స్యకారులు మన వృత్తి పనిముట్లు వలలు, తెప్పలు, వల పందిరిలతో ఇబ్రహీంపట్నం మార్కెట్ యార్డ్ నుండి ఎన్ ఆర్ గార్డెన్ వరకు జరిగే మత్స్యకారుల ర్యాలీలో ప్రతి మత్స్యకార సోదరి సోదారులు హాలో మత్స్యకార చలో ఇబ్రహీంపట్నం అనే నినాదంతో అధిక సంఖ్యలో తరలివచ్చి మత్స్యకారులు ఐక్యత చాటలని కోరారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ ముదిరాజ్ యుత్ అధ్యక్షులు శ్రీధర్ వర్మ, యూత్ ఉపాధ్యక్షులు మంగ అశోక్, యువత కార్యవర్గం గుడాల గిరిబాబు ముదిరాజ్ అజయ్, మంగ మధు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

RNI . TELTEL / 2022 / 83463 జాతీయ దిన పత్రిక తరంగాలు Tharangalu Daily News Paper

# ఈ నెల 23 న చలో సంక్షేమ భవన్ జయప్రదం చేయండి.

**-హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం 23 న హైదరాబాద్ సంక్షేమ భవన్ ముందు ధర్నా.**



**కల్వకుర్తి సెప్టెంబర్ 22 తరంగాలు**
కల్వకుర్తి తాలూకా కేంద్రంలో సిఐటియు. కార్యాలయంలోని కెవిపిఎస్ వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన కేవీపీఎస్ జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరుశరాములు. మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23వ తేదీన హైదరాబాదులోని సంక్షేమ భవన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్టు KVPS .జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరశు రాములు అన్నారు ఆయన మాట్లాడుతూ 2017 వ సంవత్సరంలో పెంచిన మెస్ చార్జీల ధరలతో సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నేడు మార్కెట్లో ఉన్న ధరలకు అనుగుణంగా పెంచాలని నిత్యావసరాల ధరలు అధికంగా ఉండడం వలన విద్యార్థులకు మెనూ ప్రకారం మెనూ అందడం లేదని కేవలం ప్రభుత్వం మెనూ చార్ట్ చూపి విద్యార్థుల యొక్క కడుపులను మాడుస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో సుమారు 3 లక్షల 30 వేల మంది విద్యార్థులు సంక్షేమ హాస్టల్లో చదువుతున్నారని హాస్టళ్లకు మౌలిక వసతులు శాశ్వత భవనాలు లేకపోవడం వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు గతంలో ప్రభుత్వం హాస్టల్లో మరమ్మత్తుల కోసం కొంతమేర నిధులను విడుదల చేస్తామని చెప్పి ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు. సంక్షేమ హాస్టల్లో అపరిశుభ్రత రాజ్యం ఏలుతుందని విషపురుగులు హాస్టల్ లోకి ప్రవేశించి విద్యార్థులకు హాని తలపెడుతున్నాయని వీటి నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. పెరిగిన ధరల ప్రకారం 2500 రూపాయలు మెస్ చార్జీలు పెంచాలని. హాస్టళ్లకు పక్క భవనాలు నిర్మించాలని. రాష్ట్రంలో 858 సంక్షేమ హాస్టల్లు అద్దె భవనాలు కొనసాగుతున్నయని వీటికి శాశ్వత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పులిజాల అశోక్ కెవిపిఎస్ నాయకులు దాద మౌని గణేష్ నారిమళ్ళ కుర్మయ్య మంత్రి వెంకటయ్య చంద్రయ్య పరమేష్ తదితరులు ఉన్నారు.

# మంగళపల్లి వాగు దగ్గర వంతెన నిర్మించాలని వినతి

**-ఎమ్మెల్యే కసిరెడ్డి కి సమస్యలు వివరిస్తున్నా మాజీ వైస్ ఎంపీపీ**



**ఆమనగల్లు సెప్టెంబర్ 22 తరంగాలు**
అమనగల్లు మండలంలోని మంగళపల్లి గ్రామ పంచాయతీ చెన్నారం రోడ్డు మధ్య లో ఉన్న వాగు దగ్గర బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అమనగల్లు మండల మాజీ వైస్ ఎంపీపీ జక్కు అనంత రెడ్డి ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వం లో అనేకసార్లు ప్రజాప్రతినిధులకు విన్నవించిన స్పందించలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు మంగళపల్లి నుంచి చెన్నారం గ్రామానికి వెళ్ళే దారిలో ఉన్న వాగు దగ్గర వంతెన లేక గ్రామస్థులు వర్ష కాలంలో రాకపోకలకు పడుతున్న ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని బ్రిడ్జి నిర్మాణం చేయాలని వారు ఎమ్మెల్యేను వేడుకున్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వంతెన నిర్మించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో వెంకట్ రెడ్డి.కేఎన్ఆర్ యువ సేన జిల్లా నాయకులు విజయ్ రాథోడ్ పాల్గొన్నారు

# మేడిగడ్డ తాండకు సీసీ రోడ్డు కొరకు నిధులు మంజూరు చేయండి

**-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి విన్నవిస్తున్న కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్**



**ఆమనగల్లు సెప్టెంబర్ 22 తరంగాలు**
అమనగల్లు మండలంలోని మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీకి నూతన సీసీ రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి కసిరెడ్డి యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారని కసిరెడ్డి యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ పేర్కొన్నారు

# రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించండి..

**-వనపర్తి జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు బచ్చు రాము**



**వనపర్తి సెప్టెంబర్ 22 తరంగాలు**
కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా రేషన్ డీలర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రేషన్ డీలర్ల సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు బచ్చు రాము అన్నారు.రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలని, తూకం వేసి బియ్యం పంపేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వనపర్తి రేషన్ డీలర్లు రాఘవేంద్ర, ప్రవీణ్, ఆనంద్, మన్యం, జనార్ధన్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# చదువు చెప్పే చదువుల తల్లికి కష్టం వచ్చింది అని విద్యార్థుల చేయుత



**జడ్చర్ల సెప్టెంబర్ 22 తరంగాలు**
జడ్చర్లలో గత కొద్దిరోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు బక్క రాఘవులు కంపౌండ్ కు చెందిన ఉపాధ్యాయురాలు శారదా, ఇల్లు వానొచ్చే కూలిపాయే నీడ కరువైంది అని తెలిసింది. ఒకవైపు మాకు చదువు చెప్పిన ఉపాధ్యాయురాలికి కష్టం వచ్చింది అని తెలిసి దయానంద స్కూల్ 2004 సంవత్సరం ఆమెతో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఆమెకు వారి వంతుగా ఆర్థిక సహాయంగా అందించారు.


# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**ఆమనగల్లు సెప్టెంబర్ 22 తరంగాలు**
ఈరోజు ప్రజ్ఞ పబ్లిక్ ఉన్నత పాఠశాల 1994-95 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 30వ సంవత్సరం సందర్భంగా ఆమనగల్లు లోని ఆలేటి నారాయణ ఫంక్షన్ హాల్ లో జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా 1994 95 సంవత్సరంలో పదవ తరగతికి విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ సమావేశమై తమ ఆపాత మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ప్రతి ఒక్కరూ ప్రస్తుతం తాము ఉన్న ఉన్నత పరిస్థితులకు ప్రజ్ఞ పబ్లిక్ ఉన్నత పాఠశాల మరియు ఉపాధ్యాయ బృందం చేసిన కృషిని కొనియాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ పబ్లిక్ పాఠశాల పూర్వ కరస్పాండెంట్ శ్రీ ఎం. శ్రీనివాసులు సార్, శ్రీ అశోక్ రెడ్డి సార్, మదన్మోహన్ సార్, ఉమా రాణి టీచర్, శాస్త్రి సార్, వెంకటాచారి సార్ మరియు ప్రజ్ఞ పబ్లిక్ పాఠశాల 1994- 95 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సీతయ్య, D .శ్రీనివాసులు( చిన్న శ్రీను) విజయమోహన్, ఏలె శివప్రసాద్, , సంతోష్ కుమార్, లావణ్య, వినీల మరియు ఇతర పూర్వ విద్యార్థులు అందరూ పాల్గొనడం జరిగింది.

# తెలుగు రాష్ట్రాల్లోభారీ సభ్యత్వ దిశగా ఆర్ పి ఐ అత్వాలే పార్టీ

**-మైనారిటీ జాతీయ అధ్యక్షుడు జాన్ మస్కు**




**ఎల్ బీ నగర్ సెప్టెంబర్ 22 తరంగాలు**
డాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్ స్థాపించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అట్వాలే) మైనారిటీ సెల్ జాతీయ అధ్యక్షుడు జాన్ మస్కు అద్వర్యం రెండు తెలుగు రాష్ట్రాలలో పదివేల మంది సభ్యత్వం చేయడం జరిగింది. ఈ సభ్యత్వం కార్యక్రమం దేశ వ్యప్తంగా కొనసాగుతోంది జాన్ మస్కు తెలియజేశారు. విజయవాడలో, ఖమ్మం లో వరద బాధితులకు గత 15రోజుల నుండి నిత్యా అన్నదానం కొనసుగుతున్నట్లు తెలిపారు. వరద లో ఇల్లు కోల్పోయిన 100మంది దళిత కుటుంబాలకు ఇంటికి 15వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు.. అక్టోబర్ 3వ తేదీన ఆర్ పి ఐ ఆట్వాలే పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సౌత్ ఇండియా కార్యాలయాన్ని హైదరాబాద్ లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు,కళాశాలలో భారత రాజ్యాంగాన్ని పుస్తకాల రూపం లో పంచిపెటానునట్లు తెలిపారు. డిసెంబర్ మూడవ తేదీన ఢిల్లీ లో జరుగబోయే 180 దేశాల ప్రతినిధులతో ఆర్ పి ఐ పార్టీ ఎన్ ఆర్ ఐ సమావేశానికి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సభకు అన్ని రాష్ట్రాల జాతీయ కమిటీలు,రాష్ట్ర కమిటీలు ఆహ్వానం పంపించడం జరిగింది.రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసే కార్యక్రమలు అన్నిటిని విజయవంతం చేయాలని జాన్ మస్కు పిలుపునిచ్చారు.

# ఏచూరి కి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**వనపర్తి సెప్టెంబర్ 22 తరంగాలు**
వనపర్తి జిల్లా కేంద్రం దాచలక్ష్మయ్య ఫంక్షన్ హాలులో ఆదివారం నిర్వహించిన కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అంచెలంచెలుగా ఎదిగి, సీపీఎం ప్రధాన కార్యదర్శి అయ్యారనీ 1985లో భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీలో, 1988లో కేంద్ర కార్యవర్గంలో, 1999లో పొలిట్ బ్యూరోలో ఏచూరికి చోటు దక్కడం ఆయన నిబద్ధతకు నిదర్శనం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యాచారంలో బీజేపీ సభ్యత్వ నమోదు



**యాచారం సెప్టెంబర్ 22 తరంగాలు**
భారతీయ జనతా పార్టీ ( బిజెపి) బలోపేతానికి బీజేపీ ప్రతి కార్యకర్త ఓ సైనికుడి లా కృషి చేయాలని భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బీజేపి నేషనల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు . యాచారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బీజేపి నేషనల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి , కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్ , ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిలర్ నాయిని సత్యనారాయణ , బీజేపీ సీనియర్ లీడర్ టేకుల రామ్ రెడ్డి , గోగికర్ రమేష్ , శ్రీనివాస్ గుప్త ,మాజీ సర్పంచ్ విజయ్ కుమార్ , బీజేవైఎం జిల్లా నాయకులు గొరిగే బీరప్ప, దొంతగోని నరేందర్ గౌడ్, మేకం ఐలేష్ ఉపాధ్యక్షులు పత్తి రాజు, సాటు మల్లేష్,వేణు , మరియు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## పర్సనలో లోన్స్ కోసం వేటాడుతున్నారా.. అయితే ఈ విషయాలు తెలుసుకోండి..!!




ప్రస్తుతం దేశంలో చాలా మంది లోన్స్ కోసం వేటాడుతున్నారు. సగటున ప్రతి భారతీయుడి రుణాలు వేగంగా పెరిగిపోవటంపై రిజర్వు బ్యాంక్ కూడా కొంత ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పర్సనల్ లోన్ కోసం ప్రయత్నించటానికి ముందు ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన కొన్ని ముఖ్యమైన విషయాలు ఇక్కడ ఉన్నాయి. ఆర్థిక అత్యవసర పరిస్థితిని ఎదుర్కొన్నప్పుడు లేదా అకస్మాత్తుగా డబ్బులు అవసరమైనప్పుడు ప్రజలు సహజంగా వ్యక్తిగత రుణాల కోసం వెతుకుతారు. ఈ క్రమంలో మీరు బ్యాంకులు లేదా ఎన్బీఎఫ్సీ నుంచి రుణం కోసం ప్రయత్నించవచ్చు. పర్సనల్ లోన్ అనేది అసురక్షితమైన రుణం. ఈ క్రమంలో పర్సనల్ లోన్ తీసుకోవటానికి ముందు కొన్ని కీలక అంశాల గురించి తెలుసుకోవాల్సి ఉంటుంది.

– సాధారణంగా ఎంతవరకు లోన్ పొందవచ్చనే విషయాన్ని పరిశీలిస్తే.. రుణగ్రహీతలు ప్రస్తుత రుణ బాధ్యతకు లోబడి నికర నెలవారీ ఆదాయంలో 20 రెట్లు వరకు వ్యక్తిగత రుణాన్ని పొందవచ్చు. ఉదాహరణకు ఒక వ్యక్తి నెలవారీ ఆదాయం రూ. 1,00,000 ఉన్నట్లయితే వారు అత్యధికంగా రూ. 20 లక్షల వరకు లోన్ పొందవచ్చు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే ఇప్పటికే మీరు ఒక రూ. 5 లక్షలు పొందినట్లయితే మిగిలిన రూ. 15 లక్షల రుణాన్ని పొందటానికి ప్రయత్నించినా బ్యాంక్ అంత మొత్తాన్ని అందించటానికి అంగీకరించదు. రుణగ్రహీత చెల్లింపు విషయంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా చూసుకునేందుకు రుణ సంస్థలు ఈ విధంగా చేస్తుంటాయి.-- అయితే ఇక్కడ పర్సనల్ లోన్ పొందటానికి వ్యక్తులు అందుకోసం ముందుగా కొన్ని కీలక డాక్యుమెంట్లు రెడీ చేసుకోవాల్సి ఉంటుంది. కావాల్సిన ముఖ్యమైన పత్రాలను పరిశీలిస్తే.. శాలరీ స్లిప్, ఇన్కమ్ టాక్స్ రిటర్న్, అడ్రస్ ప్రూఫ్, పాన్ కార్డు వంటి వివరాలను అందించాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో కంపెనీకి సంబంధించిన బేసిక్ వివరాలు ఇతర డాక్యుమెంట్లను సైతం బ్యాంకులు లేదా రుణ సంస్థలు అడుగుతుంటాయి.

## యూజర్ల కోసం వాట్సాప్ వెరైటీ..
# ఇక నచ్చిన థీమ్‌తో చాటింగ్..!

ప్రముఖ ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్ వాట్సాప్.. తన యూజర్ల కోసం రోజుకో కొత్త ఫీచర్ పరిచయం చేస్తోంది. తద్వారా వాట్సాప్ ను ఆల్-ఇన్-వన్‌గా రూపొందించడానికి కసరత్తు చేస్తున్నది. యూజర్ల భద్రత కోసం ఇప్పటికే పలు ఫీచర్లు తెచ్చిన వాట్సాప్.. తాజాగా 'థీమ్ చాట్' అనే ఫీచర్ తెచ్చే పనిలో పడింది. ఈ ఫీచర్ సాయంతో యూజర్లు తమ చాటింగ్‌కు వారికి నచ్చిన థీమ్‌లు జోడించవచ్చు. రంగులతోపాటు నచ్చినట్లు వాట్సాప్ యూజర్లు తమ చాట్ పేజీ రూపొందించుకోవచ్చు. యూజర్ల అనుభవం మెరుగు పర్చడంతోపాటు చాటింగ్ మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు ఈ ఫెసిలిటీ తీసుకొస్తోంది వాట్సాప్. అయితే ప్రస్తుతం ఈ ఫీచర్ డెవలపింగ్ దశలోనే ఉందని ఎప్పటికప్పుడు వాట్సాప్ అప్ డేట్స్ అందించే వాబీటా ఇన్ఫో తన బ్లాగ్ లో తెలిపింది. త్వరలోనే బీటా




యూజర్లకు ఈ ఫీచర్ అందుబాటులోకి వస్తుందని పేర్కొంటూ సంబంధిత స్క్రీన్ షాట్ కూడా షేర్ చేసింది.

**ఇదీ నేపథ్యం..**

వాట్సాప్‌తోపాటు మెటా అనుబంధంగా పని చేసే మరో సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఇన్‌స్టాలో స్టోరీ పోస్టు చేస్తున్నప్పుడు తమకు నచ్చిన వ్యక్తులకు 'ఏ' సాయంతో ట్యాగ్ చేస్తాం. దీనివల్ల అలా ట్యాగ్ చేసిన వ్యక్తులకు మనం స్టోరీ పోస్ట్ చేసినట్లు నోటిఫికేషన్ వెళడం ద్వారా వారంతా ఈ పోస్ట్ చూస్తారు. అలాగే వాట్సాప్ కూడా ఇటువంటి ఫెసిలిటీని అందుబాటులోకి తేవాలని భావిస్తోంది. అంటే వాట్సాప్ స్టేటస్ పెడుతున్నప్పుడూ యూజర్లు తమ కాంటాక్ట్స్ లో నచ్చిన వ్యక్తులకు ట్యాగ్ చేయొచ్చు. కానీ, ఇన్‌స్టాలో మాదిరిగా ట్యాగ్ చేసిన వ్యక్తి పేరు వాట్సాప్ స్టేటస్ లో అందరికీ కనిపించదు. యూజర్ల ప్రైవసీకి భంగం కలగకుండా వాట్సాప్ ఈ ఫీచర్ తీసుకొస్తున్నది.

## 20 రోజుల్లోనే రూ.33,700 కోట్ల ఎఫ్‌పీఐ పెట్టుబడులు.. కారణమిదే..!


ఈ నెలలో ఇప్పటి వరకూ దేశీయ స్టాక్ మార్కెట్లలో విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ) రూ. 33,700 కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టారు. కీలక వడ్డీరేట్లు తగ్గిస్తూ యూఎస్ ఫెడ్ రిజర్వ్ నిర్ణయం తీసుకోవడం, భారత్ మార్కెట్లో వృద్ధి నేపథ్యంలో ఈక్విటీ మార్కెట్లలో ఎఫ్ పీఐ పెట్టుబడులు పెరగడానికి కారణమైంది. ఈ ఏడాదిలో ఎఫ్‌పీఐలు పెట్టుబడులు పెట్టడం రెండో నెల. ఇంతకుముందు గత మార్చిలో రూ. 35,100 కోట్ల విలువైన పెట్టుబడులు ఇన్వెస్టర్లు దేశీయ ఈక్విటీ మార్కెట్లలో మదుపు చేశారు. ఇదే ధోరణి ఇక ముందు కూడా కొనసాగుతుందని జియోజిత్ ఫైనాన్సియల్ సర్వీసెస్ చీఫ్ ఇన్వెస్ట్ మెంట్ స్ట్రాటర్జిస్ట్ వీకే విజయ్ కుమార్ అంచనా వేశారు. డిపాజిటరీల నుంచి వచ్చిన డేటా ప్రకారం విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు ఈ నెల 20 వరకు నికరంగా రూ. 33,691 కోట్ల పెట్టుబడులు



పెట్టారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకూ రూ. 76,572 కోట్ల పెట్టుబడులను ఈక్విటీ మార్కెట్లలో ఎఫ్ పీఐలు మదుపు చేశారు. జూన్ నుంచి నికరంగా ఈక్విటీ మార్కెట్లలో ఎఫ్ పీఐలు షేర్ల కొనుగోళ్లు నికరంగా కొనసాగుతూ వచ్చాయి. ఏప్రిల్, మే నెలల్లో రూ. 34,252 కోట్ల విలువైన షేర్లను ఎఫ్ పీఐలు కొనుగోలు చేశారు.

## టీ20లు అస్సలు నచ్చవు..
# నాకు ఇష్టమైన ఫార్మాట్ అదే..!

ఈ కాలపు విధ్వంసక ఓపెనర్లలో ట్రావిస్ హెడ్ ఎంత ప్రమాదకరమో తెలిసిందే. క్రీజులో ఉన్నంతసేపు తుఫాన్‌లా చెలరేగే అతడు స్కోర్‌బోర్డును రాకెట్ వేగంతో ఉరికిస్తాడు. తాజాగా ఇంగ్లండ్‌పై కూడా ఈ డాషింగ్ బ్యాటర్ సుడిగాలి ఇన్నింగ్స్‌లతో అదరగొడుతున్నాడు. అన్నిరకాల షాట్లతో అలరించే హెడ్‌కు ఇష్టమైన ఫార్మాట్ ఏదో తెలుసా.. టెస్టులే. అవును.. ఈ విషయాన్ని అతడే స్వయంగా వెల్లడించాడు.ఇంగ్లండ్ గడ్డపై వన్డేల్లో శతకంతో మెరిసిన హెడ్ మ్యాచ్ అనంతరం.. 'నాకు టీ20ల కంటే టెస్టు ఫార్మాట్ అంటేనే ఇష్టం' అని చెప్పేశాడు. పొట్టి ఫార్మాట్‌లో పెట్రేగిపోయే అతడేనా ఆ మాట అన్నది అని ఆశ్చర్యపోతున్నారా? అయితే.. ఇది చదవాల్సిందే. 'నేను టీ20ల కంటే టెస్టు క్రికెట్ ఆడడాన్ని ఎక్కువగా ఆస్వాదిస్తాను. టెక్నిక్, పరిస్థితులు.. ఇలా ఏ కోణంలో చూసినా సరే అది చాలా కష్టమైన ఫార్మాట్. టీ20 ఫార్మాట్ దాని కంటే జఠిలమైనది.పొట్టి క్రికెట్‌లో అత్యధిక స్ట్రయిక్‌రేటుతో



బ్యాటింగ్ చేయాలనే ఒత్తిడి ఉంటుంది. స్ట్రయిక్ రేటు 130, 140, 150.. ఇలా ఉండాలి. కానీ, టెస్టుల్లో అలాకాదు. జాలీగా ఆడొచ్చు. అందుకనే టీ20ల కంటే టెస్టులు ఆడడమే తేలిక' అని 30 ఏండ్ల హెడ్ వెల్లడించాడు. ఇప్పటివరకూ 49 టెస్టులు ఆడిన హెడ్ 16, హాఫ్ సెంచరీలు, ఏడు సెంచరీలు బాదాడు. అది కూడా 64.75 స్ట్రయిక్ రేటుతో. అతడి అత్యధిక స్కోర్.. 175.క్రీజులో హెడ్ కుదురుకున్నాడంటే ఆ రోజు బౌలర్లకు కాళరాత్రే. ఎడాపెడా బౌండరీలతో చెలరేగిపోతాడు. అతడి ఆటకు బలైన జట్లలో భారత్ మొదటిది. అవును.. అన్ని జట్ల మాట ఏమోగానీ టీమిండియా అంటే చాలు హెడ్ శివాలెత్తిపోతాడు. నిరుడు ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ( WTC 2023) ఫైనల్లో సెంచరీతో టీమిండియా ఆశలపై నీళు చల్లాడు. ఆ తర్వాత వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో మరోసారి శతక(137) గర్జనతో ట్రోఫీని అందకుండా చేశాడు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం సాక్షిగా విధ్వంసక శతకంతో కంగారూలకు ఆరో వరల్డ్ కప్ సాధించి పెట్టాడు హెడ్.

## చెలరేగిన పరాగ్, రావత్..
# చాంపియన్‌గా 'ఇండియా ఏ'

ఆద్యంతం ఉత్కంఠగా సాగిన దులీప్ ట్రోఫీలో "ఇండియా ఏ' చాంపియన్‌గా నిలిచింది. ఇండియా సీ పై అద్భుత విజయంతో ట్రోఫీని అందుకుంది. మయాంక్ అగర్వాల్ బృందం నాలుగో రోజు 'ఇండియా సీ'ని 132 పరుగుల ఓడించి అగ్రస్థానంతో విజేతగా అవతరించింది. సాయి సుదర్శన్(111), రుతురాజ్ గైక్వాడ్(44)లు పోరాడినా ఇండియా సీకి గట్టెక్కించలేకపోయారు. బ్యాటింగ్, బౌలింగ్‌లో ప్రత్యర్థిని హడలెత్తించంతో పాటు ఫీల్డింగ్‌లోనూ అదరగొట్టిన మయాంక్ సేన సగర్వంగా ట్రోఫీని ముద్దాడింది. అనంతపూర్ వేదికగా ఇండియా సీ,




ఇండియా ఏ జట్లు 'నువ్వానేనా' అన్నట్టు తలపడ్డాయి. తొలుత శశ్వత్ రావత్(124), అవేశ్ ఖాన్(51 నాటౌట్)ల మెరుపులతో ఇండియా ఏ 297 పరుగులు చేయగలిగింది. అనంతరం అకీబ్ ఖాన్(3/43), అవేశ్ ఖాన్(3/63)లు చెలరేగి ఇండియా సీని 234కే నిలువరించారు. వికెట్ కీపర్ అభిషేక్ పోరెల్(82) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో రియన్ పరాగ్(73), శశ్వత్ రావత్(52)లు ఇండియా సీ బౌలర్లపై ఎదురుదాడికి దిగి మెరుపు హాఫ్ సెంచరీలు బాదారు. దాంతో, ప్రత్యర్థికి మయాంక్ సేన 350 పరుగుల భారీ టార్గెట్ నిర్దేశించింది. పేస్ ద్వయం తనుష్ కొతియాన్(3/47), ప్రసిధ్ కృష్ణ(3/50)లు విజృంభణతో ఆ జట్టు 217కే కుప్పకూలింది. దాంతో, అగ్రస్థానానికి దూసుకెళ్లిన ఇండియా ఏ ట్రోఫీ విజేతగా అవతరించింది.

# స్పోర్ట్స్

## టెస్టుల్లో అశ్విన్ మరో ఘనత..
### షాక్‌లో ఆస్ట్రేలియా లెజెండ్

సుదీర్ఘ ఫార్మాట్‌లో మ్యాచ్ విన్నర్‌గా పేరొందిన రవిచంద్రన్ అశ్విన్ మరోసారి తన మ్యాజిక్ చూపించాడు. తనకు అచ్చొచ్చిన చెపాక్ టెస్టులో బంగ్లాదేశ్ బ్యాటర్లకు మూడు చెరువుల నీళ్లు తాగించాడు. మొదట బ్యాటుతో సెంచరీ కొట్టేసిన అతడు.. ఆ తర్వాత ఆరు వికెట్లతో చెలరేగిన తీరు అమోఘం. సంచలన బౌలింగ్‌తో టీమిండియాను విజయ పథాన నడిపిన అశ్విన్ వ్యక్తిగతంగా మరో ఘనత



సాధించాడు.ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్(WTC) 2024-25లో అత్యధిక సార్లు ఐదు వికెట్ల ప్రదర్శనతో రికార్డు నెలకొల్పాడు. తన పోటీదారుడు అయిన ఆస్ట్రేలియా లెజెండ్ నాథన్ లియాన్ కు అశ్విన్ భారీ షాకిచ్చాడు. సొంతమైదానం అయిన చెపాక్‌లో అశ్విన్ తన తడాఖా చూపించాడు. తొలి రోజు సెంచరీతో జట్టును ఆదుకున్న అశూ భాయ్.. రెండో ఇన్నింగ్స్‌లో 688తో బంగ్లాదేశ్‌ను బెంబేలెత్తించాడు. దాంతో, డబ్ల్యూటీసీ 2024-25 సైకిల్‌లో 11వసారి అతడు ఐదు వికెట్ల ప్రదర్శనర చేశాడు. ఆసీస్ దిగ్గజ స్పిన్నర్ లియన్ 10 పర్యాయాలు ఈ ఘనత సాధించాడు.డబ్ల్యూటీసీలో ఐదు వికెట్ల వీరులు టెస్టు చాంపియన్‌షిప్ సైకిల్‌లో అశ్విన్ అత్యధికసార్లు ఐదు వికెట్లతో టాప్‌లో కొనసాగుతున్నాడు. అతడి తర్వాతి స్థానం లియాన్‌ది కాగా.. భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా నాలుగో స్థానంలో ఉన్నాడు.

1. రవిచంద్రన్ అశ్విన్ (భారత్) -11 పర్యాయాలు.
2. నాథన్ లియాన్ (ఆస్ట్రేలియా) - 10 పర్యాయలు.
3. ప్యాట్ కమిన్స్ (ఆస్ట్రేలియా) - 8 పర్యాయాలు. 4. జస్ప్రీత్ బుమ్రా (భారత్)- 7 పర్యాయాలు.
5. టిమ్ సౌథీ (న్యూజిలాండ్ ) - 6 పర్యాయాలు.
6 . జోష్ హేజిల్‌వుడ్ (ఆస్ట్రేలియా) - 6 పర్యాయాలు.

ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్‌లో హ్యాట్రిక్ ఫైనల్‌పై కన్నేసిన భారత్ ఆ దిశగా దూసుకెళ్లుతోంది. ఈ ఏడాది ఆరంభంలో ఇంగ్లండ్ ను చిత్తు చేసిన టీమిండియా తాజాగా బంగ్లాదేశ్‌పై భారీ విక్టరీతో అగ్రస్థానంలో నిలిచింది. సెప్టెంబర్ 27న కాన్పూర్‌లో జరిగే రెండో టెస్టులోనూ విజయంతో సిరీస్ పట్టేయాలని రోహిత్ సేన భావిస్తోంది.

MOVIES TIME

సోమవారం 23, సెప్టెంబర్ 024


తరంగాలు
Tharangalu Daily News Paper



# అయ్యో సమంతకి మరో టెన్షన్..

## ప్రియాంక టఫ్ టాస్క్ ఇచ్చారా.?

గాయాలు తగలకుండా నేను యాక్షన్ పార్ట్ కంప్లీట్ చేయలేనా? అని ఓపెన్‌గా చెప్పిన సమంత.. స్ట్రెస్ గురించి కూడా మాట్లాడబోతున్నారా? ఆమెకు అంతలా ఒత్తిడి పెంచే విషయాలు ఏం జరుగుతున్నాయని అనుకుంటున్నారా.?సామ్ స్ట్రెస్‌కీ, ప్రియాంక చోప్రా చేష్టలకు లింకేంటి.? నేను యాక్టివ్ అయిపోయాను.. ఇంక చూడండి నా డాఖా అంటూ హింట్ ఇచ్చారు నటి సమంత.దానికి తగ్గట్టే షూటింగుల జోరు పెంచారు. ఆ మధ్య యాక్షన్ సీక్వెన్స్ చేస్తున్నప్పుడు కాస్త గాయం తగలడంతో కొంచెం రెస్ట్ తీసుకున్నారుఆమె నటించిన సిటాడెల్ రిలీజ్ కోసం జనాలు కూడా ఇష్టంగానే వెయిట్ చేస్తున్నారు. సిటాడెల్‌ని జనాలు ఎలా రిజీవ్ చేసుకుంటారోననే టెన్షన్ కన్నా..ప్రియాంక చోప్రా ఇటీవల అనౌన్స్ చేసిన విషయం సమంతను ఎక్కువ కంగారు పెడుతోంది. ఆల్రెడీ ప్రియాంక సిటాడెల్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. అందుకే దాని నెక్స్ట్ సీజన్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు ప్రియాంక.సమంత నటించిన సిటాడెల్‌ని ప్రేక్షకులు ఆదరించాలి. ఆ వెంటనే నెక్స్ట్ సీజన్‌కి సైన్ చేయాలి.. తన సినిమాలు, తన ప్రాజెక్టులను కంప్లీట్ చేస్తూనే ఎప్పటికప్పుడు..ప్రియాంక చోప్రా ఇస్తున్న టాస్కులను కూడా సక్సెస్‌ఫుల్‌గా కంప్లీట్ చేయాల్సిన కంపల్సరీ సిట్యుయేషన్‌లో కనిపిస్తున్నారు సామ్.. ఇంతకీ ప్రియాంక స్పీడ్ సామ్‌లో టెన్షన్ పెంచుతున్నట్టా.? లేనట్టా.? ఇదో ఇంట్రస్టింగ్ టాపిక్.



# కథ విన్న తర్వాత నిద్రపోలేకపోయా..

## అమరన్‌పై శివకార్తికేయన్

కోలీవుడ్ స్టార్ యాక్టర్ శివకార్తికేయన్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ SK 21. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో వస్తోన్న ఈ చిత్రం అమరన్ టైటిల్‌తో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. కోలీవుడ్ స్టార్ యాక్టర్ శివకార్తికేయన్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ 21. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో వస్తోన్న ఈ చిత్రం అమరన్ టైటిల్‌తో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీలో సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. విశ్వరూపం ఫేం రాహుల్ బోస్ విలన్‌గా నటిస్తున్నాడు.అమరన్ అక్టోబర్ 31న దీపావళి కానుకగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా జరిగిన ఓ ఈవెంట్‌లో శివకార్తికేయన్ మాట్లాడుతూ.. తాను అమరన్ కథ విన్న తర్వాత నిద్రపోలేకపోయానని.. అప్పుడే భారతీయ ఆర్మీ మేజర్ ముకుంద్ వరదరాజన్ కథను అందరికీ చెప్పాలని నిర్ణయించుకున్నానని చెప్పాడు. మిలటరీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ చిత్రంలో శివకార్తికేయన్ మేజర్ ముకుంద్ వరదరాజన్ పాత్రలో నటిస్తున్నాడు. సరిహద్దులో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయి అశోక చక్ర అవార్డు పొందారు మేజర్ ముకుంద్ వరదరాజన్. ఈ చిత్రాన్ని రాజ్ కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్, సోనీ పిక్చర్స్ ఫిలిమ్స్ ఇండియా సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ప్రమోషన్స్‌లో సాయిపల్లవి సంప్రదాయ చీరకట్టులో మెరిసింది. నిర్మాత కమల్ హాసన్ కూడా మూవీ లవర్స్‌తో చిట్ చాట్ చేశాడు. ఇప్పటికే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అమర జవాన్ల సేవలను స్మరించుకుంటూ అమరన్ మేకింగ్ వీడియోను షేర్ చే శా ఠ ు మేకర్స్.



# ఆ సమయంలో అనరాని మాటలన్నారు..

## పాపం ఏడ్చేసిన పూర్ణ.!

పోస్ట్ డెలివరీ మహిళల శరీరాకృతి ఎలా ఉంటుంది.? పూర్వంలా ఉండటం సాధ్యమేనా.? పర్ఫెక్ట్ వర్కవుట్లు చేసి, కొన్నాళ్లకు పాత షేప్‌లోకి వచ్చేసేవారు ఉంటారేమో.. నేను రాలేకపోయాను. ఆ సమయంలో నన్ను అనరాని మాటలన్నారు.వాళ్లంటున్నది నన్ను కాదు.. ఓ తల్లిని అనే భావనే నన్ను ముందుకు నడిపింది అని గుర్తుచేసుకుంటున్నారు పూర్ణ. రీసెంట్ టైమ్స్ లో కుర్చీ మడతపెట్టి సాంగ్ ఎంత పెద్ద హిట్ అయిందో స్పెషల్‌గా మెన్షన్ చేయాల్సిన పనిలేదు.దాసు బావా.. అంటూ స్క్రీన్ మీద పూర్ణ వేసిన స్టెప్పులకు ఫిదా అయిపోయారు ఘట్టమనేని ఫ్యాన్స్.. అంతలా మెప్పించిన పూర్ణ, అంతకు ముందు తెలుగులో చేసింది తక్కువ సినిమాలే అయినా.. బాగానే గుర్తుండిపోయారు.మహేష్ సినిమాలో పూర్ణ స్పెషల్ సాంగ్ చేయడం ఇదేం తొలిసారి కాదు. అంతకు ముందు కొరటాల సినిమాలోనూ రాములోరు వచ్చినారురో సాంగ్‌లో స్పెషల్‌గా స్టెప్పులేశారు ఈ బ్యూటీ. మహేష్ పోస్టర్లు చూస్తూ.. వావ్ ఏం హీరో అనుకున్న తనకు అలాంటి అవకాశం వస్తుందని కల్లో కూడా ఊహించలేదంటారు పూర్ణ.మహేష్ సినిమా వల్ల తన కెరీర్‌కి కూడా చాలా ప్లస్ అయిందన్నది పూర్ణ చాలా సందర్భాల్లో చెప్పిన మాట. కుర్చీ మడతపెట్టి అవకాశం వచ్చినప్పుడు తన శరీరాకృతిని గుర్తుచేసుకుని, ఫ్యాన్స్ ఒప్పుకుంటారా అని కూడా మదనపడ్డారట.దానికి తగ్గట్టే తన పిక్స్ రిలీజ్ అయినప్పుడు విపరీతంగా ట్రోల్స్ ఎదురయ్యాయని గుర్తుచేసుకున్నారు. ఓ బిడ్డకు జన్మిచ్చాక ఇలాంటి వాటికి కుంగిపోకూడదని సర్దిచెప్పుకున్నారట పూర్ణ.అయినా, ఆ పాట రిలీజ్ అయ్యాక ఆ స్టెప్పులను అందరూ రీక్రియేట్ చేసి మెచ్చుకుంటుంటే, అంతకు ముందు విన్న విమర్శలు అసలు గుర్తుకురాలేదంటున్నారు ఈ కేరళ లేడీ.

# కుర్చీ మడతపెట్టి' సాంగ్‌కు డ్యాన్స్ చేసిన మృణాల్ ఠాకూర్..

టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్‌బాబు , మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వచ్చిన సూపర్ హిట్ చిత్రం గుంటూరు కారం ఈ సినిమాలోని 'కుర్చీ మడతపెట్టి' పాట ఎంత ఫేమస్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మహేశ్‌బాబు, శ్రీలీల ఊరమాస్ స్టెప్పులతో థియేటర్లలో మోత మోగించింది ఈ పాట. ఇప్పటికే ఈ పాటకు కోలీవుడ్‌తో పాటు మాలీవుడ్ సెలబ్రిటీలు స్టెప్పులు వేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ పాటకు టాలీవుడ్ భామ సీతారామం బ్యూటీ మృణాల్ ఠాకూర్ డ్యాన్స్ చేసింది.రీసెంట్‌గా ఓ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన మృణాల్ ఠాకూర్ 'కుర్చీ మడతపెట్టి' సాంగ్‌కు స్టెప్పులేసింది. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినిమాల విషయానికి వస్తే.. ప్రభాస్ కల్కి సినిమాలో గెస్ట్ రోల్‌లో కనిపించిన ఈ భామ ప్రస్తుతం వరుసగా బాలీవుడ్ సినిమాలు చేస్తుంది. పూజా మేరీ జాన్, హై జవానీ తో ఇష్క్ హెూనా హై, సన్ ఆఫ్ సర్దార్ 2 సినిమాలతో పాటు తుమ్ హి హెూ సినిమాలతో ఈ భామ బిజీగా గడుపుతుంది.



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**